లీడర్

సంచలన వార్తా పత్రిక

SANCHALANA VAARTHA PATRIKA LEADER

సోమవారం • 1 జనవరి 2018 । సంపుటి : 20 సంచిక : 156 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00

Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

Read / Share / Fallow

www.leaderepaper.com

www.facebook.com /leaderramanamurthy/

S & D

పూల పరిమళాలు..




ఉడాపార్కు వద్ద ఎంజీఎం పార్కులో పూల ప్రదర్శనను తిలకిస్తున్న విశాఖ నగర వాసులు

రాజకీయాల్లోకి రజనీ..

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోగా కొత్త పార్టీ స్థాపిస్తా

- 234 సీట్లలోనూ పోటీ చేస్తా
- అభిమానుల సమావేశంలో ప్రకటించిన తలైవా



చెన్నై: అభిమానుల కేరింతల మధ్య సూపర్ స్టార్ రజనీకాంత్ తన పొలిటికల్ ఎంట్రీని ప్రకటించారు. 21 ఏళ్ల ఎదురు చూపుకు ముగింపు పలికారు. 1996 నుంచి రజనీకాంత్ పొలిటికల్ ఎంట్రీ కోసం అభిమానులు ఎదురు చూస్తున్న సంగతి తెలిసిందే. తాను రాజకీయాల్లోకి వస్తున్నట్లు ఆదివారం ప్రకటించారు. చెన్నైలో ఆరో రోజు అభిమానులతో సమావేశమైన రజనీ మిగతా 2లో ▶

2017కి వీడ్కోలు.. 2018కి స్వాగతం

మరో కొన్ని గంటల్లో న్యూ ఇయర్ జోష్

సరికొత్త ప్రణాళికలతో ముందుకు సాగిపోదాం 2లో

ఉద్యోగినిపై క్యాబ్ డ్రైవర్ అత్యాచార యత్నం!

సెజ్‌లో ఘటన!!

దువ్వాడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

విశాఖ క్రైం, న్యూస్‌లీడర్: ఓ మహిళా ఉద్యోగినిపై క్యాబ్ డ్రైవర్ అత్యాచారానికి పాల్పడినట్టు తెలిసింది. దువ్వాడ స్పెషల్ ఎకనామిక్ జోన్‌లో హైదరాబాద్‌కు చెందిన ఒక పరిశ్రమలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగినిపై క్యాబ్ డ్రైవర్ అత్యాచార యత్నానికి పాల్పడిన సంఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. ఈ మేరకు మహిళా ఉద్యోగి దువ్వాడ పోలీసులకు మిగతా 2లో ▶

సంచలన వార్తాపత్రిక
లీడర్ క్లాసిఫైడ్స్
విశాఖపట్నం | సోమవారం 1-1-2018

S & D

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

Minimum 1 week రోజుకి రూ.40/- మాత్రమే **Size : 1x3**

CONTACT : 92466 21490 / 92982 05388

5% GST EXTRA

డిగ్రీ సప్లమెంటరీ పరీక్షలకు ఆన్ లైన్ రిజిస్ట్రేషన్

ఏయూ.,న్యూస్ లీడర్ :-ఆంధ్ర విశ్వవిశ్వవిద్యాలయం డిగ్రీ సప్లమెంటరీ పరీక్షలకు ఆన్ లైన్లో వివరాలను నమోదు ప్రక్రియ ప్రారంభిస్తున్నట్లు కంట్రోలర్ అఫ్ ఎక్జామినేషన్ ఎస్.వి. సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ పరీక్షలను 2009-10 నుంచి 2014-15చేరిన, గ్రేడింగ్ విధానం కలిగిన విధానం కలిగిన విద్యార్థులకు సంభందించిన పరీక్షల షెడ్యులను విడుదల చేశారు. నేటి నుంచి 9 వ తేది వరకు విద్యార్థుల వివరాలను నమోదు చేసుకుంటారు. జనవరి 17 నుంచి 20 వ తేది వరకు ఆన్ లైన్ చలాన్లను పోంది పరీక్ష రుసుము చెల్లించాలి. 2వేల అపరాధ రుసుముతో పాటు ప్రతిరోజు రూ.50/- అదనంగా చెల్లించాదానికి 30 వ తేది వరకు గడువు ఉంది.ఫిబ్రవరి 5 వ తేదితో పరీక్షల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగుస్తుంది.

పరీక్ష రుసుము చెల్లించిన రశీదులు ఫిబ్రవరి7 నుంచి 12 వతేదిలోగా విశ్వవిద్యాలయానికి చేరాలి.ఆన్లైన్ రిజిస్ట్రేషన్ రుసుము రూ.55/- ప్రతి విద్యార్థి చెల్లించాల్సి ఉంటుంది. బెటర్ మెంట ఫీజుకు అదనంగా రూ.2000/- చెల్లించాలి. థియరీ పేపర్లకు ప్రాక్టికల్ పరీక్షలు మార్చి 1 వ తేది నుంచి నిర్వహిస్తారు. వాటి వివరాలు బి.ఎ,బి.కామ్,బి.యస్సీ, వృత్తి విద్యాకోర్సులైన బి.బి.యమ్, బి.సి.ఎ,బి.హెచ్.యం.సి.టి విద్యార్థులకు గాను 750, బియస్సి విద్యార్థులకు గాను 850 పరీక్షలకు చెల్లించాల్సి ఉంటుంది. సప్లిమెంటరీ విద్యార్థులకు ఒక్కో పేపరుకు 250రూ చొప్పున గరిష్ఠంగా చెల్లించాలి.

డిగ్రీ సప్లమెంటరీ పరీక్షలకు ఆన్ లైన్ వివరాలను నమోదు ప్రక్రియను అభ్యర్థులు సద్వినియోటపరుచుకోవాలని కంట్రోలర్ అఫ్ ఎక్జామినేషన్ ఎస్.వి. సుధాకర్ రెడ్డి అన్నారు.

రాజకీయాల్లోకి రజనీ..

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయ రంగ ప్రవేశంపై స్పష్టత ఇచ్చారు. అభిమానులతో సమావేశం సందర్భం గా రజనీకాంత్ మాట్లా డుతూ, వెనకడుగు వేసే ప్రసక్తే లేదని చెప్పా రు. ఎవర్నీ విమర్శించడం తమ అభిమతం కాదని, ప్రత్యామ్నాయాన్ని తీసుకురావడమే తమ లక్ష్యమని చెప్పారు. తమ పార్టీకి మంచి కేడర్, వాచ్ డాగ్స్ కావాలని తెలిపారు. పార్టీకి సంబంధించిన కార్యాచరణను, విధివిధానాలను త్వరలోనే ప్రకటిస్తానని చెప్పారు. ఇకపై ప్రతి ఎన్నికలో తమ సైన్యం ఉంటుందని, అయితే త్వరలో జరగనున్న లోకల్ బాడీ ఎన్నికలకు మాత్రం తమ పార్టీ దూరంగా ఉంటుందని... సమయం చాలా తక్కువ ఉండటంతో, పార్టీని సమాయత్తం చేయడం కష్టమవుతుందని ఆయన చెప్పారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లోగా కొత్త పార్టీ స్థాపిస్తానని, తమ పార్టీ 234 స్థానాల్లోనూ పోటీ చేస్తుందని తెలిపారు. డబ్బు, పదవి ఆశతో మాత్రం రాజకీయాల్లోకి రావడం లేదన్నారు. 'ప్రస్తుతం రాజ్యం ఏలుతున్న పార్టీలు ప్రజలకు దోచుకుంటున్నాయి. నేనురాజకీయాల్లోకి వచ్చాక ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే మూడేళ్లలోనే రాజీనామా చేస్తాను. తమిళనాడు రాష్ట్రం గురించి ఇతర రాష్ట్రాలు హేళన చేసి మాట్లాడుతున్నాయి. రాజకీయాల్లోకి రావాలన్న నిర్ణయం నేను ఇప్పుడు తీసుకోకపోతే పెద్ద తప్పు చేసినవాడినవుతాను. ప్రజాస్వామ్యం పేరిట కొందరు రాజకీయ నాయకులు ప్రజలను దోచుకుంటున్నారు. రాజకీయాలు నాకు కొత్తేం కాదు అన్నారు. గత ఆరు రోజులుగా తన ప్రకటన కోసం ఎదురు చూస్తున్న అభిమానులం దరికీ రజనీ ధన్యవాదాలు తెలిపారు. రజనీ పొలిటికల్ అనౌన్స్ మెంట్‌తో ఆయన అభిమా నులు పండుగ చేసుకున్నారు. బాణసంచా కాల్చి సందడి చేశారు.

సినర్జీస్‌లో అగ్ని ప్రమాదం

పెయింట్‌లు దగ్ధం

ఖగాజువాక, న్యూస్‌లీడర్: విశాఖ స్పెషల్ ఎకనామిక జోన్‌లో ఉన్న సినర్జీస్‌డోరియా కంపెనీలో ఆదివారం తెల్లవారు జామున స్వల్ప అగ్ని ప్రమాదం జరిగింది. అగ్ని కీలల ఎగిసిపడి పక్కనున్న కంపెనీ ఇతర భాగాలకు అలుముకోకుండా పెదగంట్యాడ అగ్నిమాపక కేంద్రం సిబ్బంది సకాలంలో మంటలను అదుపు చేశారు. దీంతో పెను అగ్ని ప్రమాదం తప్పింది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. సినర్జీస్ కంపెనీలో పలు విభాగాల్లో పెయింటింగ్ పనుల నిర్వాహణ కోసం భారీస్థాయిలో పెయింట్ డబ్బాలను నిల్వ చేశారు. అయితే తెల్లవారు జామున విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాపించాయి. దీంతో లక్ష రూపాయలు మేర పెయింట్ డబ్బాలు దగ్ధమయ్యాయి. విషయం తెలుసుకొన్న పెదగంట్యాడ అగ్నిమాపక కేంద్రం సిబ్బంది హుటాహుటిన ప్రమాదస్థలికి చేరుకొని మంటలను అదుపు చేశారు. అయితే షార్ట్‌సర్క్యూట్ ఎలా జరిగింది, ఎక్కడ జరిగిందన్నదానిపై ఆరా తీస్తున్నారు. సినర్జీస్ డోరియా కంపెనీలో వివిధ వాహనాల డిస్కులు తయారీ చేస్తారు. ఇక్కడ మిశ్రమ లోహం(ఎల్లాయ్ వీల్స్)తో డిస్కులు తయారు చేస్తారు.

ఉద్యోగినిపై క్యాబ్ డ్రైవర్ అత్యాచార యత్నం!

(మొదటి పేజీ తరువాయి)

ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. హైద్రాబాద్‌కు చెందిన ఒక కంపెనీలో మహిళా ఉద్యోగి విధులు నిర్వహించుకొని శనివారం సాయంత్రం 6.30గంటల సమయంలో ఇంటికి పయనమైంది. రోజూ వచ్చే క్యాబ్‌లో వెళ్తుండగా మార్గమధ్యలో క్యాబ్ డ్రైవర్ నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి ఆమెపై అత్యాచారానికి యత్నించినట్టు తెలిసింది. బాధితురాలు ఫిర్యాదు మేరకు దువ్వాడ పోలీసులు సంఘటనపై విచారణ ప్రారంభించారు. క్యాబ్ డ్రైవర్ కోసం గాలిస్తున్నారు.

2017కి వీడ్కోలు.. 2018కి స్వాగతం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: కాలం క్షణ క్షణంగా కరిగిపోతోంది. ఎదుట నిలబడి పలకరి స్తుంది. రాలిన ప్రతి క్షణం ఒక జ్ఞాపకంగా మిగు లుతుంది. జీవనయానంలో దాటిన మైలురాళ్ల విజయాలను మిగులుస్తాయి. ఏడాదిలో ఎన్నో పతనాలు, తీపిగుర్తులు, చేదు అనుభవాలు నడుమ 2017 చరిత్ర పుటల్లో కలిసిపోయింది. చీకటివైపు వెలుగుల వైపు పరుగులు తీస్తూ.. కోటి ఆశలతో కొంగొత్త కిరణాలతో 2018 వత్సరానికి ప్రజలు ఆనందోత్సాహాల నడుమ స్వాగతం పలకనున్నారు.

నేటితో 2017 పరిసమాప్తం అయ్యింది. మరి కొన్ని గంటల్లో కొత్త సంవత్సరంలోకి అడుగిడబోతున్నాం. నూతన సంవత్సరానికి ఉత్సాహంగా స్వాగతం చెప్పడానికి యావత్ ప్రపంచం ముస్తాబైంది. ఈ రోజు సాయంత్రం నుంచి వేడుకలు ప్రారంభం కానున్నాయి. హోటల్స్, రిసార్ట్స్, పబ్బులు, ఫామ్‌హౌస్‌లు, ఫంక్షన్ హాల్స్‌లో కార్యక్రమాలతో కిటకిటలాడను న్నాయి. గత ఏడాది తీసుకున్న నిర్ణయాలను సమీక్షించుకుని ఈ ఏడాది ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలనే ఆలోచనలో ఉన్నాం.

2018లో మంచి జరగాలని.......

కొత్త సంవత్సరం అనగానే సరికొత్త నిర్ణయాలు, ప్రణాళికలు, వాటిని ఆచరించేం దుకు కృషి చేద్దాం. జీవితానికి పరిమళాలు ఎలా అద్దుకోవాలో తెలుసుకుందాం. ఉన్నత శిఖరా లకు చేరుకునేందుకు ప్రణాళికలు రూపొందిం చుకుని ముందుకు సాగిపోదాం. భవిష్యత్ కర్తవ్యాలు ఏమిటన్న ప్రశ్న ఉదయిస్తుంది. గత ఏడాది నడవడిని సమీక్షించుకుని ముందుకెళ్లడం సముచితం. చూస్తుండగానే ఒక సంవత్సరం పూర్తయిపోయింది. కొత్త సంవత్సరం వచ్చేసిం ది. కొన్ని విజయాలు, మరి కొన్ని ఓటములు. ఒత్తిళ్ల మధ్య మెరిసే చిన్న చిన్న సంతోషాలు. ఎప్పుడు ఆనందాన్ని కోరుకోవడం స్వార్థమే. అన్నీ అనుకున్నట్లు జరిగిపోతే ఇంకేముంది. ఏదీ మన చేతుల్లో లేదు అనే భావలతో కాలం కరిగిపో యింది. వెళ్లిపోతున్న సంవత్సరానికి వీడ్కోలు చెప్పి, కొత్తగా వస్తున్న సంవత్సరానికి స్వాగతం చెప్పాలి. కొత్త సంవత్సరం రాక మానదు, వస్తున్న వాటిని ఆహ్వానించాలి. కొత్త సంవత్సరం లో అంతా మంచి జరగాలని కోరుకుందాం. సమస్యలు పరిష్కారమవ్వాలని ఆశిద్దాం. నూతన సంవత్సరాన్ని మనస్ఫూర్తిగా ఆహ్వానిద్దాం. అందరికీ నూతన సంవత్సర శు భాకాంక్షలు.

ఇప్పుడంతా మారిపోయింది....

కొత్త ఏడాది వస్తుందంటే రెండు మూడు వారాల నుంచి సందడి మొదలయ్యేది. గ్రీటింగ్ కార్డులు అమ్మకాలతో అంతా కళకళలాడుతుం దేది. ఆత్మీయులందరికీ నూతన సంవత్సరం తొలి రోజునే శుభాకాంక్షలు అందజేయాలన్న ఉత్సాహంతో కార్డు కొని పోస్టు చేసేవారు. ఇక పిల్లల సందడైతే చెప్పనవసరం లేదు. ఉద్యోగులు అందరూ అధికారులను స్వయంగా కలిసి పండ్లు, పుష్పగుచ్ఛాలను అందజేసి వారి అభిమానాన్ని వ్యక్తం చూసేవారు. ఇప్పుడంతా మారిపోయింది. కంప్యూటర్, సెల్‌ఫోన్లు వచ్చేసాయి. శుభాకాంక్షలు చెప్పుకునేందుకు ఆన్‌లైన్ గ్రీటింగ్ కార్డు, అభినందించేందుకో ఎస్ఎంఎస్. ఫేస్‌బుక్, వాట్స్‌యాప్‌లతోనే శు భాకాంక్షలు. ఆధునిక విజ్ఞానాన్ని వినియోగించు కుంటున్న తీరు కొంతలో నయమే. తమ చిన్ననాటికీ, ఇప్పటికీ వచ్చిన మార్పులెన్ని ఉన్నా గతాన్ని మాత్రం మరువలేం. కొత్త ఏడాదిని ఆహ్వానించేందుకు ఒక ట్రెండ్ అయిపోయింది. కొత్త సంవతంతత్సరం అంటేనే హుషారు. వేడుకలు, పాటలు, డాన్సులు మారుమ్రోడమే కాకుండా పాల్గొనేందుకు మక్కువ చూపిస్తున్నారు. దేశాలు, ప్రాంతాలు వేరైనా వేడుక ఒక్కటే...'హ్యాపీ న్యూ ఇయర్'.

సంచలన వార్తాపత్రిక
లీడర్ విశాఖపట్నం సిటీ

3న సావిత్రీభాయ్ పులే జయంతోత్సవం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ద్వారకానగర్ విశాఖ పౌరగ్రంథాలయంలో ఈ నెల 3వ తేదీన సావిత్రి భాయ్ పులే జయంతోత్సవం నిర్వహించనున్నట్టు సావిత్రిభాయ్ పూలే ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ గూడూరు సీతామహాలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యామూర్తి జ్యోతిర్మయి హాజరుకానున్నారని ఆమె తెలిపారు.

జన్మభూమి-మా ఊరులో భాగస్వాములవ్వండి

ఎమ్మెల్యే గణబాబు



గోపాలపట్నం, న్యూస్‌లీడర్: జన్మభూమి.. మా వూరు కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని, తద్వార విజయవంతం చేయాలని పశ్చిమ నియోజకర్గ శాసనసభ్యులు పెతకంశెట్టి గణబాబు పిలుపునిచ్చారు. ఆదివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతం కంటే ఈ జన్మభూమి.. మాఊరు కార్యక్రమం భిన్నంగా ఉంటుందన్నారు. 2వ తేదీ నుండి పశ్చిమలో నున్న 12 వార్డుల్లో జరుగు జన్మభూమి కార్యక్రమాల్లో నోడల్ అధికారులతో స్వయంగా దగ్గర ఉండి సమస్యలు వెనువెంటనే పరిష్కరిస్తామన్నారు. ముఖ్యంగా సాధికార మిత్రను ఈ జన్మభూమిలో ఏర్పాటు చేస్తామన్నారు. 35 కుటుంబాలకు ఒక సాధికారి మిత్రను ఏర్పాటు చేసి ఆ కుటుంబాలకు అవసరమయిన సంక్షేమ పథకాలు ఏవి అవసరమో వారు సేకరించి ప్రభుత్వం దృష్టికి తెస్తారని అందులో అర్హులైన వారందరికీ తప్పనిసరిగా అందేటట్లు తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. పార్టీలకతీతంగా ప్రభుత్వ పింఛన్లు, రేషన్ కార్డులు అర్హులందరికీ అందజేస్తామన్నారు. 31,800 డ్వాక్రా గ్రూపుల రుణాలను మాఫీ చేశామని మిగిలిన 219 గ్రూపులకు ఆధార్ కార్డుల లోపంతో రుణమాఫీ జరగలేదన్నారు. ఈ జన్మభూమిలో 1732 కొత్త రేషన్ కార్డులు రెండు వేల కొత్తపింఛన్లు అందజేస్తామన్నారు.రెండు వేల ఇళ్లకు రెండున్నర లక్షలు పూర్తి సబ్సిడీగా అందజేస్తామని 2020 సంవత్సరానికి నియోజకవర్గంలో ఒక్క పూరి గుడిసెలేకుండా చేస్తామన్నారు. నియోజకవర్గంలో 17 వేల మందికి పట్టాలందజేశామన్నారు. 4 -ఈ వైద్య కంద్రాల ద్వారా పేదవారికి ఉచితంగా వైద్యం అందజేస్తున్నామన్నారు. పుట్టిన దగ్గరనుండి మరణించేంత వరకు వారి బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా 15 రూ.లకే చంద్రన్న బీమా ఏర్పాటు చేశామన్నారు. సాధారణ మరణానికి రెండు లక్షలు, ప్రమాదవశాత్తు మరణానికి ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. వారం రోజులపాటు జరుగు జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఒక్కోరోజు ఒక్కో కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అందరూ ఆనందంగా ఉండాలన్న ధ్యేయంతోనే తెలుగుదేశం ప్రభుత్వం పని చేస్తుందన్నారు. జన్మభూమిలో జరుగు కార్యక్రమంపై చర్చ జరుగుతుందని అందులో ప్రజల నుంచి వచ్చిన స్పందనను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు. ప్రజలకు జవాబీదారితనంగా తెలుగుదేశం ప్రభుత్వం నడుస్తుందన్నారు. చంద్రన్న బీమాలో 90 వేల మంది చేరారని వారందరికి త్వరలోనే బాండ్లు అందజేస్తామన్నారు.

వికలాంగులకు సదరన్ సేవలు

3వ తేదీ కంచరపాలెం ఈ వైద్య కేంద్రం దగ్గర వికలాంగుల సదరన్ ద్వారా సర్టిఫికెట్లు పొందే విధంగా ఏర్పాట్లు చేశామని దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అపహాస్యపాలైంది

వైకాపా నాయకులు బొత్స



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న బొత్స, వైకాపా నాయకులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: టీడీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అపహాస్యపాలైందని వైకాపాసీనియర్ నాయకులు బొత్స సత్యనారాయణ ఆరోపించారు. జగదాంబ దరి పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందని, రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రజాస్వామ్యానికి తూట్లుపొడుస్తుందన్నారు. పోలీస్ వ్యవస్థను చేతుల్లోకి తీసుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, సమాజంలో ఫోర్త్ ఎస్టేట్‌గా ఉన్న మీడియాను అనిచివేస్తున్నారని అన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తూ 22 మంది ఎమ్మెల్యేలను కొన్నారు. రాష్ట్రంలో ఏ వర్గానికి విడిచిపెట్టకుండా దోచుకుతింటున్నారని ఆరోపించారు. కేంద్ర భూసేకరణ చట్టానికి తూట్లు పొడుస్తు రాష్ట్రం చట్టంచేసి ఉసురు తీసిందన్నారు. రాష్ట్రాని జీవనాధారం లాంటి పోలవరాన్ని తుంగలోకి తొక్కేశారన్నారు. పోలవరం నిర్మాణం నా జీవితాశయం అని చెబుతున్న చంద్రబాబు కేవలం కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చేందుకు మాత్రమేనని అన్నారు. నిర్దిష్ట నిర్మాణాత్మక అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడంలో బాబు సర్కారు విఫలమైందని ఆరోపించారు. మద్యం షాపులకు అనుమతులు పెంచి ఆలయాలకు వెళ్ళడంపైన ఆంక్షలు విధించారన్నారు. ప్రజలకు మేలు చేసే ఒక్క పనిని చేపట్టలేదన్నారు. ప్రజలకు వ్యవస్థమీద గౌరవం పోయిందన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక విశాఖలో ఒక్క పరిశ్రమ కూడా ఏర్పాటు చేయాలేదన్నారు. విశాఖలో జరిగిన భూకుంభకోణాల్లో ప్రజలంతా ఉలిక్కిపడ్డారని గుర్తుచేశారు. రాబోయే నూతన సంవత్సరంలోనైనా ప్రజాస్వామ్య బద్ధంగా చంద్రబాబు పరిపాలన కొనసాగించాలని అన్నారు. ఈ సమావేశంలో వైకాపా నాయకులు తైనాల విజయ్‌కుమార్, కరణం ధర్మశ్రీ, వి. కల్యాణి, తిప్పల నాగిరెడ్డి, కోల గురువులు, గరికిన గౌరీ, కె. చంద్రమౌళి, రవిరెడ్డి, పల్టి దివాకర్, పసుపులేటి ఉషాకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పెంచిన థర్డ్‌పార్టీ ఇన్యూరెన్స్ వెంటనే రద్దు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న వామన మూర్తి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: కేంద్ర ప్రభుత్వం ఆటో, మోటార్ వాహ నాలపై భారీగా పెంచిన థర్డ్‌పార్టీ ఇన్యూరెన్స్‌ను వెంటనే రద్దుచేయాలని ఆంధ్రప్రదేశ్ ఆటోడ్రైవర్స్, వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వామనమూర్తి, లారీ ఓనర్ల అసోసియేషన్ జేఏసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు జానకి రామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అఖిల పక్ష ఆటో, మోటార్ కార్మిక సంఘాల ఐక్యవేదిక అధ్వర్యంలో ఆదివారం ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ దేశంలో రోడ్డు రవాణా రంగంపై ప్రత్యక్షం గా సుమారు 25 కోట్ల కుటుంబాలు, పరోక్షంగా మరో 10 కోట్ల కుటుం బాలు ఆధారపడి జీవి స్తున్నాయన్నారు. అయితే రవాణారంగ వాహనాలపై థర్డ్‌పార్టీ ఇన్సూరెన్స్ భారీ గా ఎఫ్‌సీలపై రోజుకు రూ.50 ఫెనాల్టీ విధిస్తుం దన్నారు. దీనికి తోడు నిరం తరం ట్రాఫిక్ పోలీసు, రవాణా శాఖ అధికారులు నిబంధనల పేరుతో పెద్ద ఎత్తున కేసులు నమోదుచేసి జరిమానా వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి పన్నులు చెల్లించలేక అవస్థలు పడుతున్న మోటార్ రంగాన్ని ఆదుకు నేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దశలవారీగా ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో వై.దుర్గామల్లేశ్వరరావు, ఎస్.కె.రహమాన్, కె.తిరుపతిరావు, పి.వి.రామా రావు, బి.చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

5 నుంచి త్యాగరాజ ఆరాధనోత్సవాలు



డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: విశాఖ కళాభారతి వేదికగా జనవరి 5 నుంచి త్యాగరాజ ఆరాధనోత్సవాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు త్యాగరాజ ఆరాధన ట్రస్ట్, కళాభారతి అధ్యక్షులు సి .ఎస్.ఎన్. రాజు తెలియజేశారు. విశాఖ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ(కళాభారతి) అధ్వర్యంలో ఆదివారం కళాభారతి ప్రాంగణములో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1993లో కళాభారతి ప్రాంగణంలో త్యాగరాజ ఆలయాన్ని స్థాపించామని చెప్పారు. అప్పటి నుంచి ప్రతి ఏడాది క్రమం తప్పకుండా త్యాగరాజ ఆరాధన పూజలు, సంగీతోత్సవాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఈ ఏడాది 25 ఏళ్ళు పూర్తి అయిన సందర్భంగా రజతోత్సవ త్యాగరాజ ఆరాధానోత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఆరు రోజులు పాటు సాగే ఈ ఉత్సవాలకు దేశంలో గల వివిధ ప్రాంతాల నుంచి వెయ్యి మంది కళాకారులు, ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. ఇది ప్రపంచంలో అరుదైన విషయమని అన్నారు. నగర ప్రజలు ఈ ఉత్సవాలకు హాజరయి సంగీత కార్యక్రమాలను ఆస్వాదించాలని కోరారు. జనవరి 5 నుంచి 10 వ తేదీ వరకు నిర్వహించే ఉత్సవాల్లో లబ్ధ ప్రతిష్టులైన సంగీత కళాకారులకు అవార్డులతో సత్కరిస్తామని చెప్పారు. ఈ సమా వేశంలో కళాభారతి ట్రస్టీ రాంబాబు, ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ పంతుల గోపాల రావు పాల్గొన్నారు.

సమాజ అభివృద్ధికి జర్నలిస్టుల పాత్ర కీలకం



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: వైజాగ్ జర్నలిస్టు ఫోరం నిర్వహిస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని ఏపీఈపీడీసీఎల్ ఛైర్మన్ హెచ్.వై.దొర అన్నారు. సీతంధార నార్లభవన్‌లో ఆదివారం జర్నలిస్టులకు నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్, ఇతర వస్తువులును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆయనతో పాటు జాయింట్ పోలిసు కమిషనర్ రవికుమార్ మూర్తి, సెంచ్యూరియన్ విశ్వవిద్యాలయం ఉపకులపతి జిఎస్ఎన్. రాజు, వైసీపీ నాయకులు మళ్ళ విజయ్‌ప్రసాద్ హాజరై పాత్రికేయులకు అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి కీలకపాత్ర పోషించేది జర్నలిస్టులు మాత్రమేనని అన్నారు. అటువంటి జర్నలిస్టులకు ప్రతి ఏటా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ వారి సంక్షేమానికి కృషి చేస్తున్న వీజేఎఫ్ క్లబ్‌కు అభినందనలు తెలుపుతున్నామన్నారు. వీజేఎఫ్ చేపట్టే కార్యక్రమాల్లో తమని భాగస్వామ్యం చేయడం ఆనందాయకమన్నారు. జర్నలిస్టులందరికి నూతన, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీజేఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు కార్యదర్శి దుర్గారావు మాట్లాడుతూ వీజేఎఫ్ నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలుకు చేదోడు అందిస్తున్న వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఏడాదిలో జర్నలిస్టుల ఆటవిడుపుకు, సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేసదుతున్న సంస్థ ఏదైనా వుంది అంటే అది వీజేఎఫ్ మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో దాడి రవి, నాగరాజు పట్నాయక్, నానాజి, లక్ష్మి, ఎంఎస్‌ఆర్ ప్రసాద్, గిరి, ఈరోతి ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 16 నుంచి ఏ.యూ దూరవిద్య

పి.జి సప్లమెంటరి పరీక్షలు

ఏయూ,న్యూస్ లీడర్ : ఆంధ్ర విశ్వవిశ్వవిద్యాలయం దూరవిద్యా కేంద్రం వారు స్పెషల్ డ్రైవ్ పరీక్షలను ఫిబ్రవరి 16 నుంచి నిర్వహించనున్నట్లు కేంద్ర సంచాలకులు ఆచార్య బి.మోహిని అన్నారు. పి.జి కోర్సులు యం.ఎ, యం.యస్.సి,కోర్సులకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షలను శ్రీకాకుళంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో,కాకినాడ ఎ.కె.న్.యు.పి.జి సెంటర్ లో,హైదరాబాద్ అ.జి.కె.డి.యూ కళాశా కళాశాలలో,కోత్తవలస వాగ్దేవి కళాశాలలో పరీక్షలను నిర్వహించనున్నట్లు సంచాలకులు తెలిపారు. ఏం.ఎ కోర్సులైన సైకాలజీ,యల్.యల్.యం, సైన్స్ కోర్సులకు ఏ.యూ దూరవిద్య మాత్రమో పరీక్ష నిర్వహించబగును. ఈ స్పెషల్ డ్రైవ్ పరీక్షలు 2004-2005, మరియు 2011-2012 చేరిన విద్యార్థులు మాత్రమో అరులు.పూర్తి చేసిన ధరఖాస్తులను జనవరి 31 లోగా దూర విద్యా కేంద్రంలో అందజేయాలి.అపరాధ రుసుముతో ఫిబ్రవరి 7లోగా ధరఖాస్తు వివరాలు,టైంటేబుల్, ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని www.andhrauniversity.edu.in/sde నుంచి పొందవచ్చును. సంప్రదించవలసిన నెంబర్లు 7702557813,9963474717,0891-2844164,2844143.



స్థానిక రెండో వార్డులోని ముస్లిం ముస్తాఫా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షతన ఎస్కే కాలేషా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విశాఖ తూర్పు నియోకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు చేతుల మీదుగా వృద్ధులకు బియ్యం, పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేశారు.

చేనేత హస్తకళా మేళా ప్రారంభం



చేనేత వస్త్రాలను తిలకిస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ

డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: చేనేత వస్త్రాలు హుందాతో పాటు ఆరోగ్యాన్ని అందిస్తాయని తూర్పు నియోజక వర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు. ఎంపీపీ టీటీడీ కళ్యాణ మండపంలో కళాభారతి నిర్వహిస్తున్న చేనేత, హస్తకళా మేళాను ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఎగ్జిబిషన్‌ను తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చేనేత వస్త్రాలతో పాటు, హస్తకళలు ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. వినియోగదారుల పండుగ షాపింగ్‌లలో ఈ ప్రదర్శను వినియోగించుకోవడం వలన మంచి నాణ్యత వస్తువులుతో పాటు చేనేత కార్మికులను ప్రోత్సహించిన వారు అవుతారని అన్నారు. సంస్థ అధ్యక్షుడు జెల్ల సత్యనారాయణ మాట్లాడుతూ పోచంపల్లి, కళంకారి, ఖాది వస్త్రాలుతో పాటు మంగళగిరి చీరలు, ఫ్లోజుమెటీరియల్స్, హైదార బాద్ ఎంబ్రాయిదరీ చీరలు, గద్వాల్, చీరాల డ్రెస్ మెటీరియల్స్, జైపూర్ బెడ్‌షీట్స్ తదితర ప్రాంతాల ఉత్పత్తులు అందుబాటులో వుందామన్నారు. హస్తకళలు సంబం ధించి కొండపల్లి బొమ్మలు, ఏటికొప్పాక బొమ్మలు, హైదారబాద్ మంచి ముత్యాలు, ఖాదీగ్రామోద్యోగ్ ఆయుర్వేద ఔషదాలు, హైదారబాద్ బంజారా ఉత్పత్తులు, లెదర్ బ్యాగ్‌లు, జూట్ బ్యాగ్‌లు 1 గ్రామ్ గోల్డ్ వస్తువులు, గృహాలంకరణ వస్తువులు తదితర వన్ని వున్నాయన్నారు. సంక్రాతి పండుగ పురష్కరించుకుని జనవరి 12వ తేది వరకు మేళాను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి వడ్డేపల్లి రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి



సమావేశంలోమాట్లాడుతున్న ఇంటక్ నాయకులు మంత్రి రాజశేఖర్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కారణాలతో ఫీల్డ్ అసిస్టెంట్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.వరహాల రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, హెచ్ ఆర్ పాలసీ తక్షణమే అమలు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ గ్రామ పంచాయితీకి కార్యదర్శులను నియమించాలి అనుకుంటున్నందున విద్యార్హత కలిగిన ఫీల్డ్ అసిస్టెంట్లను పంచాయితీ కార్యదర్శులుగా నియమించాలని సూచించారు. అదేవిధంగా ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్న తనను విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం, తూర్పు గోదావరి జిల్లాల కో-ఆర్డినేటర్‌గా జాతీయ అధ్యక్షుడు జి.సంజీవరెడ్డి నియమించారని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు మంత్రి రాజశేఖర్, ఐఎన్‌టీయూసీ ప్రతినిధులు కె.ఎస్.మోహన్‌కుమార్, బి.నాగభూషన్, జి.అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
విశాఖపట్నం
సోమవారం 1-1-2018

పంచాంగం
శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంతఋతువు పుష్యమాసం శుక్లపక్షం

పుష్య శు. చతుర్దశి 11.45 వరకు
మృగశిర ను. 2:45 వరకు
వర్జ్యం రా. 10.05 నుండి 11.28 వరకు
దు.ము: ను. 12-19 నుండి 1-18 వరకు
పు.దు.ము: ను. 2-31 నుండి 3-33 వరకు
రా.కా: ఉ. 7-52 నుండి 9-24 వరకు

విలువల భూమిక..

'తోటలో అలసిన సంధ్యవేళ...నీ మాటలు చాలా సరళంగా ఉంటాయి. కానీ ఆశ్చర్యం..! నీ గురించి మాట్లాడేవారు అర్థం కాని రీతిలో పెద్ద పెద్ద మాటలు మాట్లా డతారు. నక్షత్రాల భాషను, వృక్షాల భాషను అర్థం చేసుకోగలను. నా హృదయం లేలేత నీలిరంగు పూవులా వికసిస్తుందని నాకు తెలుసు. నా జీవితం పరిపూర్ణమైన చైతన్యంతో నీరు చిమ్మే ధారలాంటిదని గ్రహించాను. వసంత రుతువు ప్రారంభ దినాలలో నీ గానం మంచు ప్రాంతాల నుండి వలస వచ్చి ఆలపిస్తున్న విహంగాల పాటల్లాగా నా హృదయంలో గూడు కట్టుకుంటున్నాయి. ఆనందమైన క్షణాల కోసం వళ్లంతా కండ్లు చేసుకొని నిరీక్షిస్తున్నాను..!" విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ 'నివేదన'లో జాలువారిన ప్రేమాక్షరాలు..! సుమ మాలికల్లాంటి ఈ అక్షర సత్యాల్ని ఆస్వాదిస్తే అర్థమవుతుంది ఆ మాధుర్యమెంతో..! మానవతా విలువల ప్రతిబింబం మన భారతీయ సంస్కృతి. అటువంటిది.. 'నీ వెంటే నేనున్నానని...' వెన్ను తట్టే హృదయాలు కరువైపోతున్న వేళ.. ప్రేమా అభిమానం, స్నేహం, సౌభ్రాతృత్వం, పరస్పర సహకారం స్థానే స్వార్థమే పరమావధిగా రాజ్యమేలుతోంది.. మనిషికీ-మనిషికీ, మనిషికీ-సమాజానికీ, మనిషికీ- విశ్వానికీ ఇలా ప్రతిచోటా ప్రతి మనిషికీ తన చుట్టూ ఉండే మానవజాతికి ఉండవలసిన అనుబంధాలే విలువలు. భౌతిక విలువలు ఉంటాయి. సామాజిక విలువలు ఉంటాయి. నైతిక విలువలు ఉంటాయి. శాస్త్రీయ విలువలు ఉంటాయి. ఈ విలువలన్నింటికీ భూమిక తప్పని సరిగా ఉంటుంది. కరుణా ప్రేమా, ఔదార్యం స్వేచ్ఛా, సత్యం సౌందర్యం, త్యాగం.. ఇటువంటి విలువలన్నీ జీవితంలో అంతర్భాగం. బాధితులూ పీడితుల కన్నీళ్లు తుడిచి వారికి మనోనిబ్బరాన్నిచ్చి వారి వెన్ను నిమిరి ఆదుకోవడంలో మానవత్వం ఉంది. నిజమైన స్వర్గం అక్కడే ఉంది. ప్రస్తుతం ప్రపంచమంతా ఉరుకులు పరుగుల జీవితంలో సతమతమవుతోంది. పుస్తకాలతో కుస్తీ పడటంతోనే పిల్లలకు రోజంతా సరిపోతోంది. తల్లిదండ్రులు బతుకుతెరువులో ఈదుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో విలువల గురించి బిడ్డలకు నేర్పేదెప్పుడు..? నేర్పేదెవరు..? మేలైన ఆ విలువల బీజాలు నాటేదెవరు..? నేటి విద్యా విధానంలో నిస్సారమైన సమాచారం ఆ చిన్ని మెదళ్లలో నింపేస్తున్నారు. వర్డ్స్‌వర్త్ మాటల్లో చెప్పాలంటే ఉపాధ్యాయుడు తరగతి గదిలో ప్రేమా ఉల్లాసం ఓపిక వంటి విలువల్ని ప్రసరించాలనీ.. మన దేశ భవిష్యత్ తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుంది. నైతిక విలువలు కలిగి ఉన్నప్పుడే భావిపౌరులు ఉజ్వల భవిష్యత్‌ను అందుకోగలరు. విలువలను ప్రసరించే విద్యా వ్యవస్థ నేటి అవసరం. కానీ మానవ విలువలన్నీ ధన ప్రభావం చుట్టూ పరిభ్రమిస్తున్నాయి. ప్రస్తుత సమాజంలో రంగు కాగితాలకిచ్చే విలువలు అంతకంటే వేలవేల రెట్లు విలువ కలిగిన మానవ జీవితానికి ఇవ్వకపోవడం దురదృష్టం. మనిషి బతకడం కోసం సంపాదించడం సరైనదే. కానీ బతకడంలో ఉన్న మాధుర్యాన్ని మనిషికి మనిషికీ మధ్య ఉండే ఆత్మీయత, అనుబంధాలను విస్మరించడం తగని పని. గీటురాయితో బంగారాన్ని పరీక్షించినట్టు మానవత్వం మనిషిని పరీక్షిస్తుంది. అసహాయులకు చైతన్యాన్నీ, బాధాతప్త హృదయాలకు ధైర్యాన్నీ నూరిపోయాల్సింది మానవత్వం. సూర్యుని నుండి కాంతీ చంద్రుడి నుండి వెన్నెలనూ ఎలా వేరు చేయలేమో అలా సహృదయుల నుండి మానవత్వం వేరు చేయలేం. ప్రతి తల్లీతండ్రీ చిన్ననాటినుంచే తమ బిడ్డల మనస్సుల్లో నైతిక బీజాలను విత్తాలి. ఆదామగా తేడా లేని వివక్ష రహిత సమాజాన్ని పెంచి పోషించాలి. ఒకప్పుడు జాతీయోద్యమ సాంప్రదాయాలు విలువలను శాసించాయి. ఈ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన నేతలు ఆదర్శప్రాయంగా నిలిచారు. అవే పాఠ్యాంశాల్లోనూ, సినిమాలూ సాంస్కృతిక సాహిత్య రంగాల్లోనూ ప్రతిబింబించాయి. సమిష్టికృషీ సమిష్టి ప్రయోజనం వాటిలో ప్రతిఫలించాయి. మరిప్పుడో...? ప్రతిదీ వ్యాపార తృష్ణే. వ్యక్తిగత ప్రయోజనాలకే పెద్ద పీట. అందుకే జాతి ప్రయోజనం, సమిష్టి లాభం, కుటుంబ శ్రేయస్సు స్థానంలో 'నాకేంటీ..?!' యిదే ముఖ్యం. వీటి ముందు అమ్మానాన్నలూ తోబుట్టువులూ ఆలుమగలూ..ఈ అనుబంధా లూ ఆత్మీయతలూ అన్నీ అప్రధానంగా కనిపిస్తున్నాయి. అందుకే మానవ విలువల భూమికగా వటవృక్షాన్ని కాపాడుకోవాలి. సమిష్టి ప్రయోజనం లోనే వ్యక్తిగత ప్రయోజనం ఉందనే సత్యాన్ని గుర్తించాలి. ఐక్య కృషికి ప్రాధాన్యత యివ్వాలి. అప్పుడే విలువలు కూడా మనమంతా ఒక్కటే.. మనందరి ప్రయోజనాలూ ఒక్కటే అనే ఆశయం చుట్టే తిరుగుతాయి. ప్రేమ పరిమళించాలన్నా, మనుషుల నడుమ ఆత్మీయ బంధం బలపడాలన్నా మానవ విలువల్ని గౌరవించాలి.

మళ్లీ పుతిన్ పోటీ!



తమ ఇంటి ముందటే అమెరికా తిష్ట వేయదాన్ని రష్యా ప్రజలు జీర్ణించుకోలేక పోయారు. సోవియెట్ గూఢచార శాఖలో పనిచేసిన పుతిన్ మారిన పరిస్థితుల్లో రాజకీయ రంగప్రవేశం చేశారు. రష్యా దయనీయ స్థితిలో ఉన్నప్పుడు 1999లో దేశ నాయకత్వం స్వీకరించారు. పాత గూఢచార విభాగం, దేశంలోని అన్ని విభాగాల్లో ఉన్న దేశాభిమానులు కమ్యూనిస్టు పార్టీ పాత నాయకత్వాన్ని వదిలి కొత్త వేదిక నిర్మించుకున్నారు. చాపకింద నీరులా ఉన్న ఈ నిర్మాణం పుతిన్‌కు అండగా నిలిచింది. నాయకత్వం లేనప్పుడు సమాజం స్తంభించి పోతుంది. సాహ సోపేతమైన, చాకచక్యం గల నాయకుడిని ఉపయోగించుకొని మార్పు తీసుకొస్తాడు అంటాడు అమెరికా అధ్యక్షుడిగా పనిచేసిన ట్రూమన్. పుతిన్‌కు ఈ వ్యాఖ్య చక్కగా సరిపోతుంది.


రష్యా పుతిన్ మళ్ళా తన కాళ్ళ మీద నిలబడి సవాలు చేయడం వల్ల, ప్రపంచం మీద అమెరికా పెత్త నం తగ్గింది. రష్యా చైనా అంత బలంగా కూడా కనిపించడం లేదు. అయినప్పటికీ తనకున్న శక్తియుక్తులతో ప్రపంచ రాజకీయాలను ప్రభావితం చేయడం పుతిన్ నాయకత్వం వల్లనే సాధ్యపడ్డది. పాశ్చాత్య దేశాలు ప్రవచిస్తున్న ప్రజాస్వామ్య స్వభావానికి భిన్నంగా రష్యా తనదైన సంప్రదాయ రాజకీయ వ్యవస్థను నిర్మించు కోవాలనేది పుతిన్ వాదన. అంతర్జాతీయ రాజకీయాల్లో అమెరికా పెత్తనం లేకుండా, భిన్న ధ్రువ ప్రపంచం ఏర్పడాలని అంటున్నారు.

రష్యా నాయకుడిగా పదిహేడేండ్లుగా కొనసాగుతూ, ప్రపంచ రాజకీయాలను ప్రభావితం చేస్తున్న పుతిన్ మళ్ళా దేశాధ్యక్ష పదవికి పోటీ చేస్తున్నారు. వచ్చే మార్చిలో ఆయన గెలువడం ఖాయమని పరిశీ లకులు అంటున్నారు. అయితే పుతిన్ ఈ సారి తమ పార్టీ తరఫున నిలబడటం లేదు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. సొంత పార్టీ యునైటెడ్ రష్యా పార్టీ తో పాటు జస్ట్ రష్యా పార్టీ పుతిన్‌కు మద్దతు ఇస్తు న్నాయి. భిన్నరంగాలకు చెందిన ప్రముఖులు ఆయనకు మద్ద తు ప్రకటించారు. ఈ విధంగా తాను ఒక పార్టీ నాయకుడిగా కాకుండా, దేశ నాయకుడిగా నిలబడాల నేది ఆయన అభిప్రాయం. రష్యా రాజ్యాంగం ప్రకారం రెండు పర్యాయాలకు మించి దేశాధ్యక్షునిగా పోటీ చేయడానికి వీలు లేదు. దీంతో 2000 నుంచి ఎనిమి దేండ్ల పాటు దేశాధ్యక్షుడిగా ఉన్న పుతిన్ ఆ తరువాత అధ్యక్ష పీఠంపై తన అనుచరుడైన మెద్వెదేవ్‌ను కూ చోబెట్టి తాను ప్రధాని పదవిలో చేపట్టారు. నాలుగేండ్లు ప్రధాని పదవిలో ఉన్నప్పుడు దేశాధ్యక్ష పదవీకాలాన్ని నాలుగేండ్ల నుంచి ఆరేండ్లకు పొడిగించుకున్నారు. ఇప్పుడు రష్యాలో పుతిన్ ప్రతిష్ఠ ఉచ్ఛస్థాయిలో ఉన్నది. మళ్ళా 2012లో అధ్యక్ష పదవి చేపట్టిన పుతిన్, ఈ ఎన్నికల్లో గెలిస్తే 2024 వరకు పదవిలో కొనసాగుతారు. అయితే పుతిన్ గెలుపు ఖాయమైనప్పటికీ, అంతోఇం తో ప్రత్యర్థిగా కనిపిస్తున్న అలెగ్జీ నవల్నీ పోటీ చేయకుండా ఎన్నికల కమిషన్ నిరోధించడం విమర్శలకు తావిస్తున్నది. ఏది ఏమైనా మరో ఆరేండ్ల వరకు అంతర్జాతీయ రాజకీయాలలో పుతిన్ క్రియాశీల పాత్ర ఉంటుందనేది ఇతర దేశాలు గమనించవలసిన అంశం.

పుతిన్ 2018లో ఎన్నికై 2024 వరకు కొనసాగితే, స్టాలిన్ తరువాత ఆధునిక రష్యాను సుదీర్ఘకాలం పాలించిన నాయకుడిగా గుర్తింపు పొందుతారు. స్టాలిన్ కాలంలో సోవియెట్ యూనియన్ అత్యంత బలమైన దేశంగా ఉండటం రష్యా ప్రజలు మరిచిపోలేదు. సోవియెట్ యూనియన్ 1991లో కుప్పకూలిన తరువాత ఏకధ్రువ ప్రపంచం ఆవిర్భ వించింది. ఒకప్పుడు సోవియెట్ యూనియన్‌లో భాగం గా ఉన్న పలు మధ్య ఆసియా రిపబ్లిక్‌లు స్వతంత్ర దేశాలయ్యాయి. ఈ కొత్త దేశాలలో అమెరికా అనేక ఉద్యమాలను సృష్టించి రష్యా వ్యతిరేక ప్రభుత్వాలను ఏర్పాటుచేయడం, సైనిక స్థావరాలను నెలకొల్పు కోవడం మొదలు పెట్టింది. తమ ఇంటి ముందటే అమెరికా తిష్ట వేయదాన్ని రష్యా ప్రజలు జీర్ణించుకోలేక పోయారు. సోవియెట్ గూఢచార శాఖలో పనిచేసిన పుతిన్ మారిన పరిస్థితుల్లో రాజకీయ రంగప్రవేశం చేశారు. రష్యా దయనీయ స్థితిలో ఉన్నప్పుడు 1999లో దేశ నాయకత్వం స్వీకరించారు. పాత గూఢచార విభాగం, దేశంలోని అన్ని విభాగాల్లో ఉన్న దేశాభిమా నులు కమ్యూనిస్టు పార్టీ పాత నాయకత్వాన్ని వదిలి కొత్త వేదిక నిర్మించుకున్నారు. చాపకింద నీరులా ఉన్న ఈ నిర్మాణం పుతిన్‌కు అండగా నిలిచింది. నాయకత్వం లేనప్పుడు సమాజం స్తంభించి పోతుం ది. సాహ సోపేతమైన, చాకచక్యం గల నాయకుడు ఈన్ని ఉపయోగించుకొని మార్పు తీసుకొస్తాడు అంటాడు అమెరికా అధ్యక్షుడిగా పనిచేసిన ట్రూమన్. పుతిన్‌కు ఈ వ్యాఖ్య చక్కగా సరిపోతుంది. మధ్య ఆసియాలో అమెరికా ప్రాబల్యాన్ని కట్టడి చేయడంలో పుతిన్ సఫలమయ్యారు. ఉక్రెయిన్ సంక్షోభంలో నాటోతో బెదరకుండా కయ్యానికి దిగి, క్రిమియాను ఆక్రమిం చుకోవడం, సిరియా సంక్షోభంలో తలదూర్చి, విజయవంతం కావడం మొదలైన చర్యల వల్ల దేశంలో పుతిన్ ప్రతిష్ఠ పెరిగి పోయిం ది. చమురు ధరలు తగ్గి ఆర్థిక సంక్షోభం ముంచెత్తినప్పుడు, దేశ ప్రజలను మానసికంగా సిద్ధం చేయడంతోపాటు, సమర్థవంతంగా దేశాన్ని గట్టెక్కించడం కూడా ఆయన స్థానాన్ని మరింత స్థిరపరిచింది.

రష్యా పుతిన్ మళ్ళా తన కాళ్ళ మీద నిలబడి సవాలు చేయడం వల్ల, ప్రపంచం మీద అమెరికా పెత్తనం తగ్గింది. రష్యా చైనా అంత బలంగా కూడా కనిపించడం లేదు. అయినప్పటికీ తనకున్న శక్తియుక్తులతో ప్రపంచ రాజకీయాలను ప్రభావితం చేయడం పుతిన్ నాయకత్వం వల్లనే సాధ్యపడ్డది. పాశ్చాత్య దేశాలు ప్రవచిస్తున్న ప్రజాస్వామ్య స్వభా వానికి భిన్నంగా రష్యా తనదైన సంప్రదాయ రాజకీయ వ్యవస్థను నిర్మించుకోవాలనేది పుతిన్ వాదన. అంతర్జాతీయ రాజకీయాల్లో అమెరికా పెత్తనం లేకుండా, భిన్న ధ్రువ ప్రపంచం ఏర్పడాలని అంటు న్నారు. అమెరికా దాడులను వ్యతిరేకిస్తూ, చర్చల ద్వారా పరిష్కారాలు సాధించాలని సూచిస్తున్నారు. ఇవన్నీ భారత్ వంటి మూడవ ప్రపంచ దేశాలకు అనుకూలమైన విధానాలు. చైనా, రష్యా, ఇరాన్ మొదలైన దేశాలు అమెరికా వ్యతిరేక శిబిరంలో ఉన్నాయి. యూరప్ దేశాలు అమెరికా నుంచి దూరం జరిగాయి. భిన్న ధ్రువ ప్రపంచం వైపుగా సాగుతున్న పరిణామాలు భారత్ వంటి వర్ధమాన దేశాల ప్రాధాన్యాన్ని పెంచుతున్నాయి.

బుద్ధుడు సందేశాలు



లోక రీతిని గమనించడమే బుద్ధుని పని..

నవజాత శిశువుకు సిద్ధార్థుడని పేరు పెట్టారు. లక్ష్యాన్ని సాధించిన వాడని ఆ మాటకు అర్థం. మయాదేవి తన చెల్లెలైన ప్రజాపతితో ఇలా అన్నది. "బుద్ధుడు కానున్న బాలుడిని కన్న తల్లి మరొక శిశువును కనడం కల్ల. నేనిక త్వరలోనే ఈలోకాన్ని, భర్తను, కుమారుడిని వదిలి వెళ్లబోతున్నాను. నేను పోయినాక ఈ బిడ్డకు నీవే తల్లివి కావాలి" ప్రజాపతి ఏడుస్తూ, అక్క కోరికకను తీరుస్తానని వాగ్దానం చేసింది. బాలుడు శుక్లపక్ష చంద్రునివలె, దినదిన ప్రవర్ధమానుడై శారీ రకంగా, మానసికంగా ఎదిగాడు. సత్యం, ప్రేమ ఆయన హృదయం నిండా కొలువు తీరా యి. సిద్ధార్థుడు యౌవనంలో అడుగు" ఎటా ్టడు. యువరాజుకు పెళ్లి చేయాలని తండ్రి నిశ్చ యించాడు. బంధువులకు వర్తమానం పం పాడు. మీ మీ రాకుమార్తెలను తీసుకొని రండి. యువరాజు తనకు నచ్చిన యువతిని భార్యగా స్వీకరిస్తాడని తెలియజేశాడు. బంధువర్గం ఇలా సమాధానమిచ్చింది. "యువ రాజు చిన్నవాడు. సున్నితంగా ఉన్నాడు. శాస్త్రాలేవీ చదువుకోలేదు. మా కుమార్తెను పోషించలేడు. యుద్ధంగనుక వస్తే శత్రువు లను ఎదుర్కొనలేడు."

రాజకుమారుడు తన వయస్సుకు తగినట్లు అల్లరి పనులు చేసేవాడు కాదు. ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ ఉండటం అతని స్వభావం. తన తండ్రి ఉద్యాన వనంలోని ఒక పెద్ద నేరేడు చెట్టుక్రింద కూర్చొని లోక రీతిని గమనించడం, ధ్యానం చేసుకోవడం అతని అలవాటు. నా బలాన్ని పరీక్షిస్తారు." అన్నాడు. తండ్రి కుమారుడు చెప్పినట్లే చేశాడు. బంధువులు, కపిలవస్తు పురవాసులు సిద్ధార్థుని బలపరాక్రమాలను, పాండిత్యాన్ని పరీక్షించ దానికి సమావేశమయ్యారు. మానసిక శారీరక పరీక్షలన్నిటిలో అతడు తన సామర్థ్యాన్ని రుజువు చేసుకొన్నాడు. తనకు సాటివచ్చేవారు దేశంలో ఎవరూ లేరని నిరూపించాడు. రుషుల ప్రశ్నలన్నింటికీ అతడు సమాధానం చెప్పాడు. కాని అతని ప్రశ్నలకు ప్రజ్ఞావంతులలో ఉత్తమోత్తముడు కూడా బదులు చెప్పలేకపోయాడు.

దిన ఫలాలు
సోమవారం -1-1-2018

మేషం: సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. వ్యక్తిగత విషయాలలో గోప్యత పాటించాలి. ఆరోగ్య సమస్యలు అసౌకర్యాన్ని కలిగిస్తాయి. ప్రియమైన వారితో విభేదాలు.

వృషభం: స్టాక్ మార్కెట్లలో పెట్టుబడుల వల్ల దీర్ఘకాలిక ప్రయోజనాలు ఉంటాయి. స్నేహితులతో సంతోషంగా గడుపుతారు. వ్యక్తిగత విషయాలలో గోప్యత పాటించాలి.

మిథునం: ఇతరుల కోసం అతిగా ఖర్చుచేసే స్వభావాన్ని నియంత్రించుకోవాలి. మహిళల ఆరోగ్యం విషయంలో అప్రమత్తంగా ఉండాలి.వ్యాపార విస్తరణలో నిర్ణయానికి వస్తారు.

కర్కాటకం: స్థిరాస్తి వ్యవహారాలు అనుకూలించడంతో లబ్ధి పొందుతారు. కుటుంబ సభ్యులు మీ అభిరుచికి అనుగుణంగా నడుచుకుంటారు. ఒకింత నిరుత్సాహానికి గురవుతారు.

సింహం: పెట్టుబడుల విషయంలో పెద్దల సలహా పాటించడం ఉత్తమం. ఆరోగ్యం విషయంలో అప్రమత్తంగా ఉండాలి. వ్యక్తిగత విషయాల్లో స్నేహితుల జోక్యం ఉంటుంది.

కన్య: ఆర్థిక వ్యవహారాల్లో అప్రమత్తంగా ఉండాలి. భావోద్వేగాలు అదుపులో ఉంచుకోవడం ఉత్తమం. చాలాకాలంగా ఎదురుచూస్తోన్న ఓ వార్తను వింటారు.

తుల: వినోదం, విలాసాల కోసం చేసే ఖర్చులను నియంత్రించుకోవాలి. సన్నిహితుల ప్రవర్తన ఇబ్బంది కలిగిస్తుంది. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. టెండర్లు అనుకూలిస్తాయి.

వృశ్చికం: ఆర్థిక వ్యవహారాల్లో ఇతరుల సలహా పాటిస్తే నష్టపోయే ఆస్కారం ఉంది. విలువైన వస్తువుల పట్ల అప్రమత్తం గా ఉండాలి. జీవిత భాగస్వామి వైఖరి ఆందోళన కలిగిస్తుంది.

ధనస్సు: పెట్టుబడుల విషయంలో స్వీయ నిర్ణయాల వల్ల ప్రయోజనం ఉంటుంది. గతంలో చేసిన సహాయం వల్ల లబ్ధి పొందుతారు. జీవిత భాగస్వామితో సంతోషంగా గడుపుతారు.

మకరం: వినోదం, విలాసాల కోసం చేసే ఖర్చులను తగ్గించుకోవాలి. ప్రేమ వ్యవహారాల్లో అప్రమత్తంగా ఉండాలి. సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

కుంభం: మీ అద్భుతమైన మేధాశక్తి అత్యంత లాభాలను కురిపిస్తుంది. వైవాహిక జీవితం సంతోషంగా సాగుతుంది. ప్రేమికుల మధ్య విభేదాలు తలెత్తే ఆస్కారం ఉంది.

మీనం: ఒక తప్పుడు సమాచారం మానసిక ఆందోళన కలిగిస్తుంది. కుటుంబంతో బంధం మరింత బలపడుతుంది. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

ఆరోగ్యం



ఫైనాపిల్ జ్యూస్‌తో ప్రయోజనాలు

మంచి భోజనం, స్వచ్ఛమైన తాగునీరు, పండ్లు.. ఇలా సక్రమంగా అన్నీ తీసుకుంటుంటే ఆరోగ్యంగా వుండవచ్చు. పండ్లలో పైనాపిల్ లేదా అనాసపండు ఆరోగ్యానికి మంచిది. ఈ పండుగ పుల్లగా లేదా తియ్యతియ్యగా ఉండే అనాసపండును తీసుకుంటే ఆరోగ్య ప్రయోజనాలెన్నో.. ఒత్తిడి, ఆందోళనకు ఎక్కువగా గురవుతున్నవారు పైనాపిల్ తీసుకుంటే మంచిది. ఇందులోని సోడియం, పొటాషియం టెన్షన్స్‌ తగ్గిస్తాయి. ఇందులోని విటమిన్ సి యాంటీబయాటిక్‌గా పనిచేస్తుంది. చిన్న పిల్లలక తిగినంత పాలు లభించనట్లయితే అలాంటి వారికి అనాసపండు రసమిస్తే మంచిదంటున్నారు వైద్యులు. కొంతమందిలో చిగుర్లు, పళ్ల నుంచి రక్తం వస్తూ ఉంటుంది.అలాంటి వారు ఈ పండు తీసుకుంటే మంచిది. గొంతు నొప్పి నుంచి బయటపడాలంటే అనాసపండు జ్యూస్ చాలా మంచిది. అనాస రసాన్ని పచ్చకామెర్ల వ్యాధి, కాలేయ వ్యాధి ఉన్నవారు ప్రతిరోజు తాగితే మంచి ఫలితం ఉంటుంది. పైనాపిల్ రసాన్ని ముఖానికి పట్టించి ఆరిన తరువాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేస్తే వయస్సు ప్రభావాన్ని తగ్గిస్తుంది. అజీర్తి సమస్యతో బాధపడేవారికి ఈజ్యూస్ దివ్య ఔషధమే.

చరిత్రలో జనవరి 1



1909 : వేద పండితుడు, గాంధేయవాది మరియు ప్రాచీన గ్రంథాల అనువాదకుడు చర్ల గణపతిశాస్త్రి జననం (మ.1996).
1940 : తెలుగు గ్రంథకర్త పానుగంటి లక్ష్మీ నరసింహారావు మరణం (జ.1865).
1951 : ప్రముఖ ఉర్దూ కవి అష్ఫక్ హుస్సేన్ జననం.
1955 : ప్రముఖ రసాయనశాస్త్రవేత్త, శాంతిస్వరూప్ భట్నాగర్ మరణం (జ.1894)
1972 : మణిపూర్ రాష్ట్రంగా అవతరించింది.
2007: ప్రసిద్ధ తెలుగు సినిమా నిర్మాత దూండీ మరణం (జ.1941).
1894 : బెంగాలి గణిత శాస్త్రవేత్త సత్యేంద్రనాథ్ బోస్ జననం (మ.1974). బోస్ కలకత్తాలో జన్మించాడు. ఆయన 1920లలో క్వాంటం మెకానిక్స్లో బోస్-ఐన్‌స్టీన్ స్టాటిస్టిక్స్ మరియు బోస్-ఐన్‌స్టీన్ కండెన్‌సేట్ సిద్ధాంతం నిర్మాణానికి గాను చేసిన కృషికి గుర్తింపు పొందాడు. ఆయన భారత దేశంలో రెండవ అత్యున్నత అవార్డు అయిన పద్మ విభూషణను 1954 లో పొందాడు. ప్రస్తుతం విశ్వంలో వ్యాపించిఉన్నాయని భావిస్తున్న దైవకణాలకు ఆయన పేరును అనగా హిగ్స్-బోసన్ కణాలని పాల్ డిరాక్ నామకరణం చేశాడు. ఆయన స్వయం బోధకుడు, బహుభాషా కోవిదుడు. ఆయన అనేక రంగాలలో అనగా భౌతిక శాస్త్రము, రసాయన శాస్త్రము, గణిత శాస్త్రము, జీవ శాస్త్రము, లోహ సంగ్రహణ శాస్త్రము, తత్వ శాస్త్రము, కళలు, సాహిత్యం మరియు సంగీతం కృషిచేశారు. ఆయన స్వతంత్ర భారత దేశంలో అనేక పరిశోధనా కమిటీలలో పనిచేసి విశేష సేవ చేశారు. బోస్ భారత దేశం లోని పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ముఖ్య పట్టణమైన కలకత్తాలో జన్మించారు. ఈయన తండ్రి సురేంద్రనాథ్ బోస్ ఒక రైల్వే ఉద్యోగి. సురేంద్రనాథ్ బోస్ కు మొదటి సంతానంగా సత్యేంద్రనాథ్ బోస్ జన్మించారు. ఈయన పూర్వీకులు కలకత్తాకు 48 కిలోమీటర్ల దూరంలో ఉన్న నదియా జిల్లాలోని బారా జగులియాలో ఉండేవారు. ఆయన ఐదవ సంవత్సరంలో విద్యాభ్యాసం ప్రారంభించారు. ఆయన చదివే పాఠశాల తన యింటికి దగ్గరలో ఉండేది. తర్వాత ఆయన కుటుంబం గోవాబహన్ కు మారినది. అచ్చట గల న్యూ ఇండియన్ పాఠశాలలో చేరాడు. తన పాఠశాల చివరి సంవత్సరంలో ఆయన "హిందూ పాఠశాల"కు మారాడు. 1909 లో జరిగిన మెట్రిక్యులేషన్ ప్రవేశ పరీక్షలో అత్యధిక మార్కులు పొంది ఉత్తీర్ణుడయ్యాడు. ఆయన తర్వాత విజ్ఞాన శాస్త్రంలో ఇంటర్ మీడియట్‌లో కలకత్తాలో గల ప్రెసిడెన్సీ కళాశాలలో చేరాడు.

తిరుమల చరితామృతం

డాలర్లకు భక్తుల నుండి చాలా గిరాకీ ఉండేది...



2006లో ఆలయంలో 300 దాలర్లు మాయమయిన సంఘటన బయటపడ్డాక, అందులో 'డాలరు' శేషాద్రి హస్తం వుందన్న ఆరోపణలు మొదలై నాయి. ఇవి అప్పటికే పదవీవిరమణ చేసి, మళ్లా ప్రత్యేకాధికారిగా నియమించబడి ఆలయంలో పనిచేస్తున్న శేషాద్రిని పదవినుంచి తొలగించాలన్న ఆందోళనకు దారితీశాయి. ఆలయంలో స్వామివారి చిత్రంతో గల దాలర్ల అమ్మకాలు ఏనాటినుండో దేవస్థానంలో జరుగుతున్నాయి. మొదట మొదట ఈ దాలర్లను, గోవిందరాజు స్వామి ఆలయంలోని టంకశాలలో చేసేవారు. నేను కార్యనిర్వహ ణాధికారిగా వున్నపుడు బంగారునగలు కరిగించడం, వాటిని స్వామిని నాణాలు (డాలర్లు)గానూ, బంగారు ముద్దలుగానూ చేయడంలో అవకతవకలు జరుగుతున్నా యన్న అనుమానాలు నా దృష్టికి వచ్చి, రిజర్వ్‌బ్యాంక్ వారితో సంప్రదించి, ఒక ఒప్పందం కుదుర్చుకున్నాం. చారిత్రక/ ఇతర విశిష్టత లేని రాళ్లనగలు, హుండీలో వచ్చిన ఆభరణాలు రిజర్వ్‌బ్యాంక్‌కు పంపితే, వారే వాటిని కరిగించి, వచ్చిన బంగారానికి సమానంగా స్వామివారి బంగారు దాలర్లు దేవస్థానానికి ఇచ్చేటట్లు, తరుగులు, కరిగింపు, ముద్రణ ఖర్చులను రిజర్వ్‌బ్యాంకు నిబంధనల ప్రకారం దేవస్థానం చెల్లించేటట్లు ఒప్పందం కుదిరింది. స్వచ్ఛమైన ఈ బంగారం దాలర్లకు భక్తులనుండి చాలా గిరాకీ వుండేది... వీటిని దేవాలయం ట్రెజరీలో వుంచి, ఆలయానికి, ఇతర విక్రయశాలలకు అమ్మకానికి పంపేవారు. అలా ఆలయంలోపల ఒక విక్రయ కేంద్రం వుంది. 'దాలరు శేషాద్రి' అధీనంలో దాలర్ల అమ్మకం జరిగేది. ఎన్నో ఏళ్లు శేషాద్రి ఈ కార్యక్రమం చేసినా, దాలర్లుపోవడం, తరుగు రావడం, అమ్మిన దబ్బు జమ కాకపోవడం వంటి సంఘటనలు ఎప్పుడూ జరగలేదు.


ట్రెజరీ నుంచి ఆలయానికి వేల దాలర్లు అమ్మకానికి వస్తాయి. అలా వచ్చిన దాలర్లు పారుపత్తేదారు శేషాద్రి అధీనంలో వుంటాయి. కొన్ని రోజులకవసరమైన దాలర్లు శేషాద్రి దాలర్లు అమ్మే కౌంటరు షరాఫ్‌లకు అందజేసి, అలా ఎన్ని అందచేశాడో పేష్కారు ఆఫీసుకు తెలియజేస్తాడు. తనకు వచ్చిన దాలర్లు షరాపులకిచ్చి, ఆ లెక్క చూపడం వరకే పారుపత్తెదారు (శేషాద్రి) బాధ్యత. షరాపు దాలర్లు అమ్మి తర్వాత పేష్కారు ఆఫీసులో ఖరీదు జమకట్టి, లెక్కలు చూపాలి... పారుపత్తేదారునుండి తాను తీసుకున్న దాలర్ల లెక్క చెప్పాల్సిన బాధ్యత షరాఫ్‌ది.... ఇది అమలులో ఉన్న విధానం.2006లో దాలర్లు మాయమయిన కేసు పూర్వపరాలు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జగన్నాథరావుగారి విచారణా నివేదికలో చాలా విశదంగా ఇవ్వబడ్డాయి. ఆ దర్యాప్తు నివేదిక ప్రకారం - వెంకటాచలపతి అనే షరాఫ్‌కు శేషాద్రి 2006 జూన్ 6 నాడు ఈ దాలర్లు అప్పగించాడు. తర్వాత 2006 జూలై 31 న శేషాద్రి పదవీ విరమణ చేసి తన దగ్గర వున్న మొత్తం దాలర్లును గురురాజుకు అప్పగించాడు.

తర్వాత తనిఖీలలో తేలిన విషయం - షరాపు దగ్గర వుందాల్సిన దాలర్లలో 300 దాలర్లు తక్కువ పడ్డాయి.... 2006 నవంబరు 5న -అంటే, దాలర్లు తీసుకున్న 5నెలలు తర్వాత -షరాపు వెంకటాచలపతి తనకు శేషాద్రి 300 దాలర్లు ఇవ్వలేదని ఫిర్యాదు చేశాడు. అప్పటికే శేషాద్రి పదవీ విరమణ చేసి నాలుగు నెలలయింది. శేషాద్రిని ప్రశ్నిస్తే - తాను దాలర్లు ఇచ్చినట్లున్న రశీదులు, దాలర్లు ముట్టినట్లు వెంకటాచలపతి వ్రాసిచ్చిన రశీదులు చూపించి, ఆ తరుగుకు, తనకేమీ సంబంధం లేదని చెప్పడంతో, కార్యనిర్వహణాధికారి అప్పటి చీఫ్ విజిలెన్స్ అధికారి హరిరావు ఐపీఎస్ ద్వారా విచారణ జరిపించారు. ఆ సమయానికి శేషాద్రి మళ్లీ ఆలయంలో నియమింపబడటంతో అప్పుడే పోయిన దాలర్ల కత మళ్లా బయటకు వచ్చింది. శాసనసభలో ప్రశ్నలు రావడం, రాష్ట్ర ప్రభుత్వం సిబిసిఐడి ద్వారా విచారణకు ఆదేశాలివ్వడం జరిగింది. దేవస్తానం వారి దర్యాప్తులోనూ, సిబిసిఐడి వారి దర్యాప్తులోనూ వెంకటాచలపతిని దోషిగా నిరూపిస్తూ ఆధారాలు చూపించబడ్డాయి. వెంకటాచలపతి ఇంటోల కొన్ని దాలర్లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకోవడంతో, వెంకటాచలపతి తానే కాజేసినట్లు ఒప్పుకున్నాడు. (ఇవన్నీ జస్టిస్ జగన్నాథరావు విచారన నివేదికలోని అంశాలు). శేషాద్రి నిర్దోషిగా తేలినా ఆలయంలోని అధికారుల వర్గవైషమ్యాల వలన, ఈ విషయం పెద్ద వివాదాస్పదమై, డిప్యూటీ కార్యనిర్వహణాధికారిలోను, పేష్కారులోను పర్యవేక్షణ లోపం వుందనీ, అన్ని దాలర్లును శేషాద్రి -వెంకటాచలపతికి ఎందుకిచ్చాడనీ... వీరందరిమీ చర్యలు తీసుకోవాలని ఆందోళన మొదలైంది.

48వ రోజుకు చేరిన ప్రజాసంకల్ప యాత్ర

చిత్తూరు: చిత్తూరు జిల్లాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 48వ రోజు ప్రజా సంకల్ప యాత్ర ప్రారంభమైంది. జగన్ తన 48వ రోజు పాదయాత్రను తంబళ్లపల్లి నియోజకవర్గం మూలపల్లి క్రాస్ నుంచి ప్రారంభించారు. జగన్ పాదయాత్ర వద్దకు భారీగా ప్రజలు, అభిమానులు తరలివచ్చారు. పాదయాత్ర ఎర్రసానిపల్లె, ఎద్దులవారిపల్లె, పరదేశిపల్లె, దాదంవారిపల్లె, తూపల్లిక్రాస్ మీదుగా ముదివీడు వరకు కొనసాగనుంది.

రజనీ ప్రకటన.. స్వామి రియాక్షన్




చెన్నై: రజనీకాంత్ రాజకీయాలపై ఇలా ప్రకటన చేశాడోలేదో.. వెంటనే బీజేపీ నేత సుబ్రమణియన్ స్వామి స్పందించారు. కాసేపటి క్రితం ఓ జాతీయ ఛానెల్‌తో మాట్లాడిన ఆయన మరోసారి రజనీపై విమర్శలు చేశారు. "రజనీ రాజకీయాల్లోకి వస్తానని మాత్రమే చెప్పాడు. అంతకు మించి వేరే ఏ వివరాలు చెప్పలేకపోయాడు. అతనో నిరక్షరాస్యుడు. ఇదంతా మీడియా హైప్ మాత్రమే. తమిళ ప్రజలను రజనీ తక్కువగా అంచనా వేస్తున్నారు. కానీ, ఆయన అనుకుంటున్నట్లు వారు అంత తెలివి తక్కువోళ్లు కాదు. చాలా తెలివైన వాళ్లు. ఎప్పుడెలా స్పందించాలో వాళ్లకు బాగా తెలుసు" అని స్వామి వ్యాఖ్యలు చేశారు. కాగా, గతంలోనూ స్వామి రజనీకాంత్‌ని లక్ష్యంగా చేసుకుని తీవ్ర వ్యాఖ్యలు చేశారు కూడా. రజనీకాంత్ రాజకీయాలకు సరిపోడని..రాజకీయాల్లో ఎలా మెలగాలన్న జ్ఞానం తలైవాకు లేదని. ఒకవేళ తప్పనిసరి పరిస్థితుల్లో రాజకీయాల్లోకి వస్తే మాత్రం ఇబ్బందికర పరిస్థితుల్ని ఎదుర్కోవాల్సి వస్తుందని స్వామి హెచ్చరించారు కూడా.

కంగ్రాట్స్ రజనీకాంత్ : కమల్ హాసన్



చెన్నై : రజనీకాంత్ రాజకీయరంగ ప్రవేశంపై కమల్ హాసన్ స్పం దించారు. రజనీ రాజకీయ ప్రవేశాన్ని కమల్ హాసన్ స్వాగతించారు. ఈ సందర్భంగా నా సోదరుడు రజనీకి శుభాకాంక్షలు తెలుపుతున్నానని కమల్ హాసన్ చెప్పారు. ఆరో రోజు తన అభిమానులతో సమావేశమైన రజనీకాంత్.. రాజకీయరంగ ప్రవేశం చేస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా రజనీకాంత్ మాట్లాడుతూ.. రాజకీయాలంటే భయం లేదు. తప్పక వస్తానని స్పష్టం చేశారు. కొత్త పార్టీని స్థాపించి వచ్చే శాసనసభ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తామని తేల్చిచెప్పారు. పదవి, డబ్బు కో సం రాజకీయాల్లోకి రావడం లేదన్నారు. రాజకీయ మార్పు కోసం సమ యం ఆసన్నమైందని రజనీ తెలిపారు. నిజాయితీతో కూడిన రాజకీయాలు చేస్తా. తమిళ ప్రజల మద్దతు ఉంటే నిజాయితీతో కూడిన రాజకీయాలు సాధ్యం అవుతాయన్నారు. అభిమానుల క్రమశిక్షణకు రజనీకాంత్ అభినం దనలు తెలిపారు.

యోగి కాన్వాయ్ ముందు దూకేశాడు

లక్నో : ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి ఆదిత్యానాథ్ కాన్వాయ్ ముందు ఓ వ్యక్తి నిన్న హల్ చల్ చేశాడు. ఒక్కసారి భద్రతా వాహనాలు ముందు దూకటంతో అంతా దిగ్భ్రాంతికి గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది అతన్ని పక్కు లాక్కెళ్లారు. శనివారం సాయంత్రం ఈ ఘటన చోటు చేసుకుంది.లోక్ భవన్‌లో ఓ కార్యక్రమానికి ఆదిత్యానాథ్ వెళ్తుండగా ఇది జరిగింది. ఆ వ్యక్తిని సోనెభాంద్రాకు చెందిన శ్యామ్‌జీ మిశ్రా(30)గా పోలీసులు అతన్ని గుర్తించారు. ఇల్లీగల్ మైనింగ్ ఆరోపణలు ఎదుర్కుంటున్న ఇద్దరు బీజేపీ నేతలపై ప్రభుత్వం ఇప్పటిదాకా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీంతో శ్యామ్‌జీ ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నాడు. రెండుసార్లు సీఎంను కలిసినప్పటికీ.. ఈ విషయాన్ని వెల్లడించేందుకు పరిస్థితులు సహకరించలేదంట. అందుకే ఈసారి ఏకాంతంగా కలుసుకోవాలని ప్రయత్నించాడు.

అయితే సిబ్బంది అతన్ని అనుమతించకపోవటంతో ఇలా చేశానని మిశ్రా చెప్పుకొచ్చాడు. కాగా, అతని గురించి సమాచారం అందుకున్న ఆదిత్యానాథ్ అతన్ని కలిసేందుకు పురమాయించినట్లు అధికారులు వెల్లడించారు.

'మొక్కల తో' ధన్యవాదాలు



నిమ్మాడ చేరిన వివిధ రకాల మొక్కలు

కోటబొమ్మాళి, డిసెంబరు 31 (న్యూస్‌లీడర్): నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర రవాణ, బీసి సంక్షేమ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, శ్రీకాకుళం జిల్లా పార్లమెంటు సభ్యుడు కింజరాపు రామ్మోహన్ నాయుడును నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయటానికి వచ్చిన ప్రతి వ్యక్తికీ ధన్యవాదాలు చెపుతూ ఒక మొక్క ఇచ్చి నాటిస్తారని స్థానిక పార్టీ నాయకులు శని వారం తెలిపారు. దీని కోసం నిమ్మాడ మంత్రి గారి స్వగృహానికి వివిధ రకాల సుమారు 30వేలు మొక్కలు వచ్చాయన్నారు. అలాగే నూతన సంవ త్సరం సందర్భంగా నిమ్మాడలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.

రమణమూర్తి సేవలు చిరస్మరణీయం



రమణమూర్తి మాష్టార్ దంపతులకు సన్మానిస్తున్న దృశ్యం

కోటబొమ్మాళి, డిసెంబరు 31 (న్యూస్‌లీడర్) : సుదీర్ఘకాలం తెలుగు ఉపాధ్యాయునిగా పనిచేసిన జేవి రమణమూర్తి సేవలు చిరస్మరణీయమని ఏఎంసీ మాజీ చైర్మన్ దుబ్బ వెంకటరావు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన రమణమూర్తిని ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా మాటాడుతూ ఎంతో మంది విద్యార్థులకు ఉన్నత శిఖరాలకు చేర్చి, ఉత్తమ పౌరుల తీర్చిద్దారన్నారు. మాష్టారు బావి జీవితాన్ని సమాజ సేవకు కేటాయించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి. పోలినాయుడుతో పాటు పలువురు ఉపాధ్యాయులు ఆయనకు సన్మానించారు.

డీజీపీ సాంబశివరావుకు ఘనంగా వీడ్కోలు

- కొత్త బాస్ ఎం.మాలకొండయ్య



అమరావతి: ఏపీ డీజీపీ సాంబశివరావుకు వీడ్కోలు పలికారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్‌లో జరిగిన కార్యక్రమంలో పోలీసు దళాలు ఘనంగా వీడ్కోలు పలికాయి. ఈ సందర్భంగా జరిగిన పరేడ్‌లో పోలీసుల గౌరవ వందనాన్ని సాంబశివరావు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి నూతన డీజీపీ మాలకొండయ్యతో పాటు పలువురు పోలీసు అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా, సాంబశివరావు కార్యదక్షతను పోలీసు అధికారులు, సిబ్బంది కొనియాడారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ 33ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొన్నా, విధి నిర్వహణలో ఎవరినీ ఎప్పుడూ ఇబ్బందులకు గురి చేయలేదన్నారు. చదువు చెప్పిన గురువులకు పాదాభివందనాలు సమర్పిస్తున్నామన్నారు. పాఠశాల విద్య అభ్యసించే సమయంలో గురువు రామకృష్ణ ప్రోద్బలంతో నాలో ఉన్న సామర్థ్యం గుర్తించానన్నారు. మొట్టమొదటి సారిగా బెల్లంకొండలో ఏఎస్పీగా విధుల్లో చేరా, ఉమేష్ చంద్ర, వ్యాస్ త్యాగాలు పోలీసులు మరువలేనివన్నారు. తీవ్రవాద సమస్య తీవ్రంగా ఉన్న కాలంలో ఎంతోమంది పోలీసులు ప్రాణాలు పణంగా పెట్టారని, దేశస్థాయిలో క్లిష్టమైన పరిస్థితులు ఎదుర్కోవడంలో ఏపీ పోలీసులు ప్రత్యేక మార్క్ సంపాదించారన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో నమ్మకం ఉంచి కట్టబెట్టిన ప్రతి బాధ్యతను సమర్థంగా నిర్వహించా అన్నారు. పదవీ విరమణ చేస్తున్న సాంబశివరావు చాలా నిబద్ధత కలిగిన వ్యక్తి అని నూతన డీజీపీ ఎం.మాలకొండయ్య కొని యాడారు.

రాష్ట్ర శాంతి భద్రతల విషయంలో సాంబశివరావు సలహాలు, సూచనలు తీసుకుంటానని, ఆయన విశ్రాంత జీవితం ఆయురారోగ్యాలతో సంపూర్ణంగా గడపాలని దేవుడిని కోరుకుంటున్నట్లు నూతన డీజీపీ ఆకాక్షించారు.

సీఆర్పీఎఫ్ కేంద్రంపై ఉగ్రదాడి

పుల్వామాలో హైటెన్షన్



శ్రీనగర్ : కల్లోల కశ్మీర్‌లో మరోసారి ఉగ్రవాదులు రెచ్చిపోయారు. పుల్వామాలోని సీఆర్పీఎఫ్ శిక్షణా కేంద్రంపై మెరుపుదాడికి తెగబడ్డారు. క్షణాల్లో తేరుకున్న భద్రతా సిబ్బంది ఉగ్రమూకలకు ధీటుగా జవాబిస్తున్నారు. ఆదివారం తెల్లవారుజామున 2:30 గంటల నుంచి ఎడతెగని కాల్పులు జరుగుతున్నాయి. ఇప్పటివరకు తెలిసిన సమాచారం ప్రకారం కాల్పుల్లో ఒక జవాన్ ప్రాణాలు కోల్పోగా, మరొకరు గాయపడ్డారు. ఉగ్రవాదుల ఏరివేత ఆపరేషన్ కొనసాగుతున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

గ్రెనేడ్లు విసిరి బీభత్సం..: తెల్లవారుజామున 2:30 గంటల ప్రాంతంలో పుల్వామా జిల్లా కేంద్రంలోని 185వ బెటాలియన్ సీఆర్పీఎఫ్ ట్రైనింగ్ సెంటర్‌లోకి చొరబడిన ఉగ్రవాదులు.. తొలుత గ్రెనేడ్లు విసిరి బీభత్సం సృష్టించే ప్రయత్నం చేశారు. ఆ వెంటనే తుపాకులతో విచక్షణా రహితంగా కాల్పులు చేశారు. వెంటనే తేరుకున్న భారత బలగాలు ఎదురుకాల్పులు ప్రారంభించాయి. క్యాంప్‌లోని ఓ బిల్డింగ్‌లో నక్కిన ఉగ్రవాదుల కోసం వేట కొనసాగుతోంది. ఒకరు లేదా ఇద్దరు ఉగ్రవాదులు ఉండి ఉండొచ్చని భద్రతా సిబ్బంది భావిస్తున్నారు.

టార్గెట్ పుల్వామా : సరిహద్దుకు సమీపంలోని పుల్వామా జిల్లాపై తరచూ ఉగ్రదాడులు జరుగుతున్నాయి.

గత ఆగస్టులో పుల్వా మా పోలీస్ క్యాంపుపై ఉగ్రవాదులు జరిపిన దాడిలో ఎనిమిది మంది సిబ్బంది చనిపోయిన సంగతి తెలిసిందే.దాదాపు 12 గంటల ఆపరేషన్ తర్వాత ఉగ్రవాదులను మట్టుపెట్టారు. ఆ తర్వాత రెండు నెలలకే శ్రీనగర్ ఎయిర్‌పోర్టుకు సమీపంలోని బీఎస్ఎఫ్ క్యాంపు సమీపంలో పేలుడు, కాల్పులు చోటుచేసు కున్నాయి. తాజా దాడికి సంబంధించిన మరింత సమాచారం తెలియాల్సిఉంది.

చెట్టును ఢీకొన్న బైక్.. ఇద్దరి మృతి

గోకవరం: ద్విచక్రవాహనం అదుపుతప్పి చెట్టును ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందగా మరో యువకుడు తీవ్రగాయాలపాలయ్యాడు. పోలీసుల వివరాల మేరకు తూర్పుగోదావరి జిల్లా గండిపల్లి మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన గెడ్డం నాని(18), ఆదిత్య(16)లతో పాటు మరో యువకుడు ద్విచక్రవాహనంపై శనివారం అర్ధరాత్రి సమయంలో గోకవరం వైపు వస్తున్నారు. సింగారమ్మచింత గ్రామం దాటిన తర్వాత మల్లవరం కూడలి మలుపు వద్ద బైకు అదుపు తప్పి చెట్టును ఢీకొంది. ఈ ప్రమాదంలో గెడ్డంనాని, ఆదిత్యలు అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్ర గాయలపాలైన మరో యువకుడిని 108 వాహనంలో రాజమహేంద్రవరం తరలించారు. గోకవరం ఎస్సై వెంకట సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

వేద నిలయంలో అధికారుల పరిశీలన

స్మారక మందిరంగా మార్చేందుకు సన్నాహాలు



చెన్నై: దివంగత ముఖ్యమంత్రి జయలలిత నివాసమైన పోయెస్ గార్డెన్‌లోని వేద నిలయాన్ని ఆమె స్మారక మందిరంగా మార్చేందుకు సన్నాహాలు ప్రారంభం అయ్యాయి. జిల్లా కలెక్టర్ అన్బుసెల్వన్ ఆధ్వర్యంలోని బృందం దీనికి సంబంధించి వేద నిలయాన్ని పరిశీలించింది. స్మారక మందిరంగా మార్చనున్నట్లు ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి ఈ ఏడాది ఆగస్టు 17వ తేదీన ప్రకటించారు. ముఖ్యమంత్రి ప్రకటనకు జయలలిత అన్న కొడుకు, కుమార్తెలు దీపక్, దీపలు వ్యతిరేకించారు. తమ వద్ద దీనికి అనుమతి తీసుకోవాలని దీపక్ ఓ లేఖను సీఎంకు పంపారు. ఈ నేపథ్యంలో మొదటి విడతగా ప్రజాపనుల శాఖ అధికారులు వేద నివాసం కొలతలు వేసే పని ప్రారంభించారు. శనివారం చెన్నై జిల్లా కలెక్టర్ అన్బుసెల్వన్ తదితరుల బృందం వేద నిలయాన్ని పరిశీలించారు. ఈ ఇంటిని ప్రభుత్వపరం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపైనా అధికారులు దృష్టి సారించారు. దీనికి సంబంధించిన వివరాలను కలెక్టర్ అన్బుసెల్వన్ అనంతరం విలేకరుల సమావేశంలోనూ వెల్లడించారు. ఈ పరిణామాల నేపథ్యంలో పోలీసులు ఆ ప్రాంతంలో భద్రత పెంచారు.

అట్రాసిటీ కేసులపై అవగాహన అవసరం

రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు ఎస్.స్వమా



శ్రీకాకుళం (సీతంపేట) న్యూస్ లీడర్:- ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులపై అవగాహన కల్గివుండలని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు సివేరు స్వమా కోరారు. శనివారం పౌర హక్కుల దినో త్సవం భాగం గా సీతంపేట మండలం మర్రిపాడు గ్రామములో ఆయన పాల్గొని మాట్లాదారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఎన్నో పౌర హక్కులను అణగారిన వర్గాలవారు వినియోగించుకోవాలని ఆయన అన్నారు. పాలకొండ డిఎస్పీ స్వరూప రాణి మాట్లాడుతూ ఏసీ,ఎస్టీ ఎట్రా సిటీ చట్టం మంచిదైనప్పటికి దుర్వినియోగం కాకుండా, సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. సిపిఎం నాయకుడు పత్తికా కుమార్ మాట్లాడుతూ బోయ,వాల్మీకలను ఎస్టీ జాబితాలో చేర్చుతూ అసంబ్లీలో చేసిన తీర్మానాన్ని ఉపసంహరించుకొనెల ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. మర్రిపాడు వైద్యాధికారి డాక్టర్ చంద్రమౌళి మాట్లాడుతూ మన్యం ప్రాంతములో మాత,శిశు మరణాలు లేకుండా అన్నివేళలా సహకరిస్తున్న సిఎచ్ డబ్ల్యు ఓ లకు నెలకు రూ.400 నుండి రూ.1000 గౌరవేతనం పెంచేందుకు సహకరించగలరాని కోరారు. ఈ విషయమై కమిసన సభ్యులు స్వమా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి గౌరవేత్తనం రూ.2000 పెంచేందుకు కృషిచేస్తామని హామీ ఇద్చారు. మర్రిపాడు సర్పంచ ప్రతినిధి వెంకటరమణ మాట్లాడుతూ మా ఎనిమిది పంచాయితులు షెడ్యూల్ ఏరియాలో చేర్చేందుకు సహకరించాలని ఆయన వేదుకున్నారు.

దీనికి స్పందిస్తూ ప్రభుత్వ దృష్టికి తీసుకెళామని కమిషన్ సభ్యులు తెలిపారు. డిడి సీతారామయ్య మాట్లాడుతూ ఏసీ,ఎస్టీ హక్కులు గురించి పూర్తి అవగాహన్ కల్గి వినియోంగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం విజయ వంతంగా జరిగేందుకు పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

డ్రగ్స్ నిందితుడు కెల్విన్ విడుదల



సాక్షి, హైదరాబాద్ : దేశవ్యాప్తంగా సంచలనం రేపిన టాలీవుడ్ డ్రగ్స్ కేసులో ప్రధాన నిందితుడు కెల్విన్ జైలు నుంచి విడుదలయ్యారు. నాంపల్లి సీబీఐ కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో ఆదివారం ఉదయం చర్లపల్లి జైలు నుంచి బయ టికొచ్చారు. డ్రగ్స్ కేసుకు సంబంధించి తనపై వచ్చిన కథనాలన్నీ అవాస్తవాలని కెల్విన అన్నారు. ఇకపై సాధారణ జీవితాన్నే కొనసాగిస్తానని చెప్పు కొచ్చారు.ఆరు నెలల కిందట వెలుగు చూసిన డ్రగ్స్ కేసు టాలీవుడ్‌ను కుదిపేసిన సంగతి తెలిసిందే. తెలంగాణ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటైన ప్రత్యేక దర్యాప్తు బృందం కేసును విచారించింది. ఈవెంట్ మేనేజర్‌గానూ పనిచేసిన కెల్విన్‌కు అంతర్జాతీయ, గోవా డ్రగ్స్ ముఠాలతో సంబంధాలున్నాయని, టాలీవుడ్‌లోని పలువురు దర్శకులు, నటీనటులకు అతను మాదకద్రవ్యాలను సరఫరా చేశాడని నిర్ధారించాయి. ఈ క్రమంలో ఆయా దర్శకులు, నటీనటులు, టెక్నీషియన్లను సిట్ విచారించింది.

కాగా, దర్యాప్తు దశలోనే ఈ కేసు నీరుగారిందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

న్యూఢిల్లీ: నూతన సంవత్సరంలో కుల, మత విద్వేషాలు లేని అవినీతి రహిత నవ భారత్‌కు నాంది పలకాలని ప్రధాని నరేంద్ర మోదీ ఆకాంక్షించారు.

కొత్త ఏడా దిలో అడుగుపెడుతున్న వేళ 21వ శతాబ్దంలో జన్మించి ఓటు హక్కు పొందడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థలోకి ప్రవేశిస్తున్న వారిని స్వాగతిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యంలో మహత్తర ఆయుధమైన ఓటుతో దేశ రూపు రేఖలను మార్చవచ్చని అన్నారు.

నవభారత్‌కు బాటలు

గత నెలలో సానుకూల భారత్ ఆవిష్కారానికి సూచనలు చేయాలని తాను కోరిన మీదట ఎన్నో నిర్మాణాత్మక సూచనలు వచ్చాయని చెప్పారు. యువత కోసం నూతన అవకాశాలు అందుబాటులోకి తెచ్చా మన్నా రు.

నైపుణ్యాభివృద్ధి నుంచి యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే ప్రక్రియ ఊపం దుకుందని చెప్పారు. అభివృద్ధి అవకాశాలను అందిపుచ్చుకునేలా నవభారత యువతను ప్రోత్స హిస్తున్నామన్నారు.

2018 రిపబ్లిక్ వేడుకలకు ఆసియా నేతలను భారత్ ఆహ్వానిస్తున్నదని చెప్పా రు.పలు ఆసియా నేతలు తొలి సారిగా గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరవుతా రని తెలిపారు. ముస్లిం మహి ళల సాధికారత కోసం

తమ ప్రభు త్వం ఏడు దశాబ్దాల నాటి ట్రిపుల్ తలాక్‌ను రద్దు చేసే చర్యలు చేపట్టిందని చెప్పారు.

ప్రధానమంత్రి కావాలని కోరిక లేదు

విజయవాడ: తనకు భారత ప్రధాన మంత్రి కావాలని కోరిక లేదని భారత ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు తెలిపారు. స్వర్ణభారతి ట్రస్ట్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ...2020 జనవరి 12కి రాజకీయాల నుంచి పూర్తిగా విరమించుకుంటానని చెప్పారు. కేవలం సమాజ సేవకే పరిమితం అవుతానని వ్యాఖ్యానించారు. భారత మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్‌ని ఆదర్శంగా తీసుకోవాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. దేశంలో 35 సంవత్సరాల వయసున్న వారు 60 శాతం మంది ఉన్నారని, ప్రపంచంలో ఏ దేశానికి ఇంత గొప్ప వనరు లేదని తెలిపారు.ప్రపంచం మొత్తం ఆర్థికంగా మందగమనం దిశగా వెళ్తున్నప్పటికీ భారతదేశం మాత్రం నిలదొక్కుకుందని, ఎంతవరకు ముందుకు వెళ్లింది అనే అంశం తరవాత అంశమని వ్యాఖ్యానించారు. ప్రజా జీవితంలో పారదర్శకత ఉండాల్సిన అవసరం ఉందన్నారు.

జన్మభూమిని విజయవంతం చేయండి



టెక్కలి, న్యూస్‌లీడర్: జనవరి 2వ తేదీ నుంచి నిర్వహించనున్న జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ మట్ట సుందరమ్మ పిలుపునిచ్చారు. మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఫించన్లు, మరుగుదొడ్లు, తదితర అన్ని సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలన్నారు. మంత్రి అచ్చెంనాయుడు సహకారంతో మండలంలో అభివృద్ధి పనులు పూర్తిస్థాయిలో నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ హరిహారరావు, బాగాది శేషగిరిరావు, మట్ట పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను పోలీసులు అడ్డుకోవడం దారుణం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ విశాఖ జిల్లా, జి.మాడుగుల మండలం, సుర్మతి గ్రామంలో 2007 ఆగస్టు 20న మా వోయిస్టుల కోసం కూబింగ్ చేస్తున్న గ్రేహౌండ్స్ దళాలు 11మంది గిరిజన మహిళలపై అత్యాచారానికి పాల్పడ్డా రు. మహిళలను అక్కడే తీవ్రంగా హింసించి, ఆఘాయిత్యానికి పాల్పడ్డారు. పోలీసుల రాక్షసత్వానికి 11 మంది గిరిజన మహిళలు బలి అయ్యారు. ఈ విషయంపై ప్రభుత్వ ప్రాసిక్యూటర్ పల్లా త్రినాద్ జి.మాడుగుల సుర్మతి వెళ్తుం టే పోలీసులు అడ్డుకున్నారు. ఒక ప్రభుత్వ ప్రాసిక్యూటర్‌ని పోలీసులు అడ్డుకోవ డం దారుణం.

ఉద్యమాలతోనే మోసాలకు కళ్లెం

మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : వినియోగదారుల ఉద్యమ బలోపేతంతోనే మోసాలకు కళ్లెం వేయవచ్చని రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. సర్క్యూట్ హౌస్‌లో జరిగిన వినియోగదారుల సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల రక్షణకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. చైతన్యం, అవగాహనతో వినియోగదారుల హక్కులు పరిరక్షణ జరుగుతుందన్నారు. కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు రశీదు తీసుకోవాలన్నారు. వస్తు సేవల్లో నష్టపోయిన వినియోగదారులు 'ఫోరం'లో కేసు వేసేందుకు న్యాయవాది అక్కర్లేదన్నారు. వినియోగదారులు హక్కులతోపాటు బాధ్యతలను కూడా గుర్తించాలన్నారు. డిస్కౌంట్ మోజులో నాణ్యత మరువొద్దన్నారు. ప్రకటనల పట్ల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వినియోగదారుల హక్కుల రక్షణకు సంబంధించి జిల్లా, మండల వినియోగదారుల సమాచార కేంద్రాలు, వినియోగదారుల క్లబ్‌లు, ధరల నియంత్రణ, విజిలెన్స్ కమిటీలను తక్షణం నియమించాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ జి.సృజనను మంత్రి పుల్లారావు ఆదేశించారు. కొనుగోలుకు ముందు వస్తువులు తయారీకి సంబంధించిన పూర్తి సమాచారాన్ని తెలుసుకునే హక్కు వినియోగదారులకు ఉందన్నారు. నాణ్యతా ప్రమాణాలు లేని వస్తువులు కొనుగోలు చేయవద్దని, హాల్ మార్క్ కలిగిన బంగారం ఆభరణాలను మాత్రమే వినియోగదారులు కొనుగోలు చేయాలన్నారు. జాయింట్ కలెక్టర్ జి.సృజన అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది అనంతరం వినియోగదారుల హక్కులు, బాధ్యతలు, కేసు వేయు విధానం గురించి 'మేలుకో వినియోగదారుడా మేలుకో' పేరుతో జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య ముద్రించిన బ్రోచర్‌ను మంత్రి పుల్లారావు విడుదల చేశారు.



బ్రోచర్ విడుదల చేస్తున్న మంత్రి పుల్లారావు, జేసీ సృజన

డీసీఐ ప్రైవేటీకరణ తగదు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: లాభాల బాటలో నడుస్తున్న డీసీఐను ప్రైవేటీపరం చేయడం సమంజసం కాదని నూసీ, యంయుఐ ప్రధాన కార్యదర్శిలు అబ్దుల్ గని శేరంగ్, అమర్ సింగ్ ఠాకూర్ పేర్కొన్నారు. 1977లో ప్రారంభమైన నా టి నుండి తక్కువ ఖర్చుతో భారతదేశ పోర్టుతో పనిచేస్తూ విశేష సేవలు అందించి ప్రపంచ వ్యాప్తంగా విశాఖ డీసీఐ పేరుగాంచిందన్నారు. భారతదేశ నావికాదళం తరుపున తవ్వకాల కాంట్రాక్ట్ కూడా డ్రెడ్జింగ్ సంస్థ నిర్వహి స్తున్నదని అన్నారు. ప్రభుత్వం తక్షణమే నిర్ణయాన్ని వెనక్కితీసుకోకపోతే దేశవ్యాప్తంగా నిరసనలు చేపడ తామని హెచ్చరించారు

బాధిత కుటుంబానికి అండగా వుంటాం

ప్రభుత్వ విప్ పెతకంశెట్టి గణబాబు

గోపాలపట్నం, న్యూస్‌లీడర్ : కుటుంబాన్ని పోషించాల్సిన యజమానిక సడన్‌గా మృతి చెందితే ఆ కుటుంబం వీధిని పడకుండా తెలుగుదేశం ప్రభుత్వం ఆదుకుంటుందని ప్రభుత్వ విప్ పెతకం శెట్టి గణబాబు అన్నారు. 68వ వార్డు గణేష్‌నగర్‌లో నివాసం వుంటున్న పెతకంశెట్టి సత్యారావు ఆకస్మికగా మృతిచెందాడు ఆయన కుటుంబం వీధిని పడకుండా మృతిని భార్య లక్ష్మికి రూ.90వేల చెక్కును ఆయన అందించారు. ఈ సందర్బంగా గణబాబు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి వచ్చిన చెక్కును వారి ఆర్థిక పరిస్థుతులకు అనుగుణంగా వాడుకోవాలన్నారు.



బాధిత కుటుంబానికి బాండు అందజేస్తున్న గణబాబు

శానిటేషన్ మెరుగుపరచండి

గణేష్ నగర్‌లో శానిటేషన్ పనితీరు బాగోలేదని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి అక్కడ కాలువలు, రోడ్లు సుభ్రం చేయాలని ఇటువంటి ఫిర్యాదులు మళ్లీ రాకుండా చూసుకోవాలని సంబంధిత శాఖాధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు సత్తిరాజు, దాడి ప్రసాద్, పెతకంశెట్టి సురేష్, గణేష్ నగర్ యూత్ కమిటీ సభ్యులు, న్యాయవాది దొడ్డి చంద్రశేఖర్, కొల్లి అప్పారావు, కొండేటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మల్కాపురం జీవీఎంసీ 49వ వార్డు పరిధిలో ప్రకాష్ నగర్‌లో శివరామకృష్ణ, వేంకటేశ్వరస్వామి ఆలయాలను నగర వైస్సార్ సీపీ అధ్యక్షుడు మళ్ల విజయ ప్రసాద్ దర్శించుకున్నారు, ఈ సందర్బంగా జరిగిన అన్నసమారాధన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమాన్ని నగర వైస్సార్ సీపీ అధ్యక్షుడు మళ్ల విజయ ప్రసాద్ ప్రారంభించారు

- న్యూస్‌లీడర్,మల్కాపురం.

అమ్మవారి ఆలయం పునఃప్రారంభం



ప్రారంభోత్సవం చేస్తున్న ఎమ్మెల్యే గణబాబు

మల్కాపురం, న్యూస్‌లీడర్ మల్కాపురం జీవీఎంసీ 49వ వార్డులో ప్రకాష్ నగర్ జాలారి శివ సంఘం ఆధ్వర్యంలో అమ్మవారి ఆలయాన్ని ప్రభు త్వ విప్ పి. గణబాబు ప్రారంభిచారు . అయన మాట్లాడుతూ సంఘం సభ్యలు అందరు కలిసి దేవాలయాలు పున నిర్మా ణం చేయడం అనందం ఉన్నది అన్నారు .ఈ కార్యక్రమం కు 48వ వార్డు టీడీపీ అధ్యక్షలు కోరిబిల్లి రాము మజ్జి సోమేశ్ కాకి అప్పలరెడ్డి , కాకి రమణ రెడ్డి కాకి పోలిరెడ్డి, మూలపక అప్పారావు , బి.అప్ప లనాయుడు బి.అప్పల నాయుడు జాలారి కుల పెద్దలు ఏలాజీరావు నూకరాజు దుర్గరావు పాల్గొన్నారు

స్వరంజలి అధ్యక్షురాలిగా జవ్వాది లక్ష్మి ఎన్నిక



విశాఖపట్నం, న్యూస్ లీ డర్ : స్వరరంజని అధ్యక్షురాలిగా జవ్వా ది లక్ష్మిని ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. బిల్డర్స్ అసోసియేషన్‌లో జరిగిన సంస్థ సర్వసభ్య సమావేశం లో ఈ ఎన్నికలు జరిగాయి.



గోపాలపట్నం నందమూరి అభిమాన సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు ఆదినారాయణ, రాష్ట్ర యువజన శక్తి అవార్డు గ్రహీత నందమూరి తారకరామారావు క్యాలండర్‌ను నందవరపు సోములు ఆవిష్కరించారు.

- న్యూస్‌లీడర్, గోపాలపట్నం.

యారాడలో తెదెపా ఆత్మీయుల కలయిక

గాజువాకః న్యూస్‌లీడర్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తున్నారని గాజువాక శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఆదివారం యారాడలో గాజువాక నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ సభ్యులు ఆత్మీయుల కలయిక ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన ఆయన ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఉన్న 15 వార్డులకు చెందిన తెదెపా మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, కార్యదర్శులు, క్రియాశీలక కార్యకర్తలు, తెదెపా అభిమానులు, కార్యకర్తలు పాల్గొని ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేసుకోవడమే కాకుండా వారి వారి సమస్యలను ఎమ్మెల్యే పల్లా దృష్టికి తీసుకుని వెళ్ళారు. జనవరి 2 నుండి జరగనున్న జన్మభూమి కార్యక్రమాలను పండుగలా నిర్వహించాలని కార్యకర్తలకు సూచించారు. కార్యకర్తలు ఐక్యమత్యంగా ఉండి నియోజక అభివృద్ధికి సహకరించాలని కోరారు ఆత్మీయులు కలయిక అనేది ఎంతో విలువలతో కూడిన సమావేశమని ఆయన తెలిపారు. స్థానిక సమస్యలు చర్చించుకునేందుకు చక్కని వేదికగా ఉంటుందని ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్లు, వార్డు, నియోజక వర్గం, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అలరించిన 'సాయి ప్రియ రాగ ప్రభ' సంగీత విభావరి



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ సాయిప్రియరాగ ప్రభ సాంస్కృతిక సంస్థ ప్రేమసమాజంలో నిర్వహించిన భక్తి, లలిత సినీ గీతాలు ఆహూతలను అలరించాయి. సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి సూర్య ప్రభ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పోర్టు ట్రస్టు సూపరింటెండెంట్ ఇంజినీర్ పీఎం.రాజు పాల్గొన్నారు.

జన్మభూమి- మా ఊరుకు సర్వం సిద్ధం

గాజువాకః న్యూస్‌లీడర్ నియోజక వర్గం పరిధిలో జనవరి 2వ తేదీ నుండి జరగనున్న జన్మభూమి- మాఊరు కార్యక్రమానికి అధికారులు సర్వం సిద్ధం చేసారు. జనవరి రెండవ తేదీన ఉదయం 9 గంటలకు 59వ వార్డు తుంగళంలో గల తారక రామా కళ్యాణమండపంలో కార్యక్రమం ప్రారంభం కానుంది. 3వ తేదీన ఉదయం 9 గంటలకు 63,64 వార్డులకు గాజువాక జిల్లా పరిషత్ హైస్కూల్లో కార్యక్రమం జరగనుంది. 4వ తేదీన 60,61 వార్డు జివియంసి జోన్-5 కార్యాలయంలో, 5వ తేదీన 51,52 వార్డులకు నెల్లి ముక్కు రామాలయం వద్ద, 6న 56,57 వార్డులకు పెదమదక శివాలయం రోడ్డు కళ్యాణమండపంలో,7న 65 వర్డుకు అక్కిరెడ్డిపాలెం జిల్లా పరిషత్ పాఠశాల నందు, 8న 62,50 వార్డులకు బీసి రోడ్డు మదర్సా నందు, 9న 54,58,53 వార్డులకు రాజీవ్‌నగర్, వడ్లపూడి కళ్యాణ మండపం నందు, 11 న55 వార్డుకు పెందుర్తిలోగల సమ్మిదొడ్డి కూడలి వద్ద జన్మభూమి- మాఊరు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు వారి సమస్యలను అదికారులకు తెలియ జూపాలని జివియంసి అదికారులు తెలిపారు. ఈ కార్యక్రమాలకు స్థానిక శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావుతో పాటుగా వివిధ విభాగాల అదికారులు పాల్గొంటారని తెలిపారు.

సెయింట్ జోసెఫ్‌లో ముగిసిన క్రీడోత్సవం

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: రెండు రోజుల పాటు జ్ఞానపురం సెయింట్ జోషఫ్ మహిళా కళాశాలలో నిర్వహిస్తున్న క్రీడా సంస్కృతి యూజీసీ జాతీయ సదస్సు ఘనంగా ముగిసాయి. శారీరక రుగ్మతుల నివారణ అనే అంశంపై అంధ్ర విశ్వవిద్యాలయం యోగ విభాగధిపతి ఆచార్య డాక్టర్ కె. రమేష్‌బాబు వివరించారు. అనంతరం ముగిపోత్సావానికి ముఖ్య అతిధిగా ఉస్మానియా విశ్వవిద్యాలయం ఫిజికల్ ఎడ్యుకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎల్‌బి. లక్ష్మీకాంత్ రాథోడ్ హాజరై యాజమాన్యాన్ని ఫిజికల్ ఎడ్యుకేషనల్ విభాగాన్ని అభినందించారు. . ఈ కార్యక్రమంలో సదస్సు కోఆర్డినేటర్ డాక్టర్. టి. శేషులత, పికె. జయలక్ష్మి, స్వాతి, రాజేష్, డాక్టర్. రమణ, మంజు, దీప్తి, రామలక్ష్మి, పాల్గొన్నారు.

వైసీపీలో నియామకాలు



రవికుమార్ రెడ్డి



దివాకర్



కంపా హనోక్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : వైఎస్‌ఆర్ సీపీలో పలు నియామకాలు జరిగాయి. పార్టీ జాతీయ అధ్యక్షులు వైఎస్. జగన్ ఆదేశాల మేరకు విశాఖ జిల్లాకు చెందిన పలువురిని వివిధ విభాగాల్లో నియమించినట్టు పార్టీ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. విశాఖ పశ్చిమ నియోజక వర్గానికి చెందిన పక్కి వెంకట సత్య దివాకర్‌ను పార్టీ రాష్ట్ర అదనపు కార్యదర్శిగాను, విశాఖ తూర్పు నియోజక వర్గానికి చెందిన గుడిమెట్ల రవికుమార్‌ను పార్టీ రాష్ట్ర అదనపు కార్యదర్శిగాను అలాగే అదే నియోజక వర్గానికి చెందిన కంపా హనోక్‌ను కేంద్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యుడిగా నియమిస్తున్నట్టు పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటనలో పేర్కొంది.

చైతన్యోత్సవ సంకీర్తన



సింహాచలం, న్యూస్‌లీడర్ : హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణచైతన్య మహాప్రభు పాదముద్రికల వద్ద అకండ హరినామ సంకీర్తన ం నిర్వహించారు. ఈ కార్యక్రమ నిర్వాహణ భక్తదాస ఆధ్వర్యంలో జరిగింది.

నెహ్రూ నగర్‌లో డిగ్రీ కాలేజీ విద్యార్థిపై దాడి

మల్కాపురం,న్యూస్‌లీడర్ : జీవీఎంసీ 46 వార్డు నెహ్రూ నగర్‌లో పూరుకుటి సాయితేజ అని యువకుడు ప్రీజమ్ బిఎస్సీ రెండవ సంవత్సరం చదువుతున్న సాయితేజ పై దాడి జరిగిది మల్కాపురం పోలీస్‌లు కేసు నమోద ప్రకారం సాయితేజ కాలేజీ ముంగించుకుని తన మేనమామ మొల్లి పైడిరాజు ఇంటికి వెళ్లి దారిలో రాళ్లు గుట్టలు అడ్డంగా ఉన్నాయని పైడిరాజు చెబుతుండగా పొరుగున ఉన్న వంకల సన్యాసిరావుకు మధ్య వాగ్వదనాలు జరుగుతుండగా ఇంటిలో నుంచి వచ్చిన సన్యాసిరావు కుమారుడు కిశోర్ పాటు ప్రభాకర్‌రావు, అప్పారావు సాయితేజ ఎడమ చేతిపై గాయపరిచారు ఈ ఘటనపై సాయితేజ మల్కాపురం పోలీస్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది ఈ కేసు సీఐ కేశవరావు పర్యవేక్షణలో దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ విఫ్ చేతులు మీదగా సీఎం రిలీఫ్ ఫండ్

మల్కాపురం,న్యూస్‌లీడర్ : మల్కాపురం జీవీఎంసి 46వ వార్డు పరిధిలో అజంతా కాలనీ నివాసం ఉంటున్నా మజ్జి అప్పలనాయుడు భార్య మజ్జి అప్పలకొండ కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ. 80వేల చెక్ ను ప్రభుత్వ విఫ్ పి.గణబాబు చేతుల మీదగా చెక్ ను అందజేశారు ఈ కార్యక్రమంలో 46వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కోరాడ .శ్రీనివాసరావు , టీడీపీ సీనియర్ నాయకులు శీరం పైడిరాజు కొత్తపల్లి ప్రభావతి బరి సూర్యప్రకాష్ పాల్గొన్నారు .

మధురవాడలో మైక్యూర్ ఉచిత వైద్య శిబిరం



వైద్యశిబిరంలో రోగులను పరీక్షిస్తున్న మైక్యూర్ వైద్యులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: మధురవాడలో ఉన్న పిడిలైట్ ఇండస్ట్రీస్ (ఫెవికాల్), స్వతంత్రనగర్ గ్రామ సేవా సంగంలో మైక్యూర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరాలకు అనూహ్య స్పందన లభించింది. మైక్యూర్ హాస్పిటల్ ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని పిడిలైట్ ఇండస్ట్రీస్ బిజినెస్ డెవలప్‌మెంట్ విజయ్ భాస్కర్, స్వతంత్రనగర్ గ్రామ సేవ సంగం కాలనీ ప్రెసిడెంట్ కె.రవి ప్రారంభించారు. ఈ సందర్భంగా మైక్యూర్ వైద్య బృందం 250 మందికి పరీక్షలు నిర్వ హించారు. వైద్య బృందం పిడిలైట్ ఇండస్ట్రీస్(ఫెవికాల్) సిబ్బందికి, స్వతంత్రనగర్ గ్రామ సేవ సంఘం ప్రముఖు లకు ఎలెక్ట్రోకార్డియోగ్రాఫీ(ఈసిజి), షుగర్, బీపీ, పరీక్షలు నిర్వహించారు. హృదయ సంబంధిత రోగాలను, మోకాళ్ళ నొప్పులకు సంబంధించి విషయాలను శీతాకాలంలో వచ్చే రోగాలను, వాటినుండి బయటే మార్గాలను, సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో పిడిలైట్ ఇండస్ట్రీస్ సీనియర్ సేల్స్ మేనేజర్ రాజ్ కుమార్, ప్రమోటర్ చంద్ర శేఖర్ స్వతంత్రనగర్ గ్రామ సేవ సంగం సెక్రటరీ బలపత్రో, మాజీ ప్రెసిడెంట్ కె. ఈశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధిలో భాగస్వాములవుదాం

స్వాతి కృష్ణారెడ్డి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : సమాజాభివృద్ధిలో అందరూ దోహదపడాలని స్వాతి కృష్ణారెడ్డి అన్నారు. ఈ పురోగతిలో రెడ్డి సమాజిక వర్గం కూడా భాగం కావాలని ఆయన సూచించారు. వేమన కల్చరల్ అసోసియేషన్ కార్యదర్శి బోరు కుమార్‌రెడ్డికి సంఘం నిర్వహించే కార్య కలాపాలకు లక్షరూపాయాల నిధిని ఆయన అందిచారు. అసోసియేషన్ వన భోజన సమారాధన తదితర కార్యక్రమాలకు ఈ నిధిని ఉపయోగపడాలని ఆయన ఆశించారు. ఇదేస్ఫూర్తితో సమాజం లో అన్నివర్గాలు, రంగాలలో వారికి అభివృద్ధి ఫలాలు అందేలా అందరూ బాధ్యత వహించాలని ఆయన పిలుపు నిచ్చారు.జిల్లాలో రెడ్డి సామాజిక వర్గంతో పాటు ప్రతి ఒక్కరికీ అసోసియేషన్ ఆదర్శంగా వుండాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో స్వాతి ప్రమోటర్స్ మేనేజింగ్ డైరెక్టర్ రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.



లక్షరూపాయాల నిధి అందజేస్తున్న స్వాతి కృష్ణారెడ్డి

విశాఖ యువసేన క్యాలెండరు ఆవిష్కరించిన మళ్ల



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మళ్ళ విజయప్రసాద్

ఎన్ఏడీ, న్యూస్‌లీడర్ : విశాక యువసేన క్యాలెండరు 2018 వైస్సార్సీపీ నగర అధ్యక్షుడు మళ్ల విజయప్రసాద్ సీతమ్మధార క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు .ఈ సందర్బంగా ప్రజలకు మిత్రులకు శ్రేయోభిలాషలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు మళ్ల తెలిపారు .ఈ కార్యక్రమంలో విశాఖ యువసేన అధ్యక్షుడు జామి భానుప్రకాశ్ ఉపాధ్యక్షులు బూడి వెంకటేశ్, జనరల్ సెక్రెటరీ కిరణ్ రెడ్డి, 67వ వార్డు ఎస్ఆర్సీపీ అధ్యక్షుడు చుక్క ప్రసాద్రెడ్డి ,దొడ్డి సతీష్ ,నగర ప్రధాన కార్యదర్శి ఎల్లపు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

జన్మభూమి-మా ఊరు జయప్రదం చేయండి

సనపల పాండురంగారావు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : జనవరి 2వ తేదీ నుంచి 11వ తీదీ వరకు జరగనున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు జయప్రదం చేయాలని టీడీపీ అధికార ప్రతినిధి సనపల పాండురంగారావు అన్నారు. ఈ సందర్బంగా 39వ వార్డు తెన్నేటి నగర్‌లో గల టీడీపీ కార్యాలయంలో ఆయన గోడపత్రిక విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యక్షురాలు పప్పల రామ రాజ్యం, బీజేపీ మహిళా నాయకురాలు సనపల రత్నకుమారి, పైడి పుణ్యవతి, ఎస్.రామలక్ష్మి, తెలుగు యువత కార్యదర్శి మూల రాము, ఆర్గనైజింగ్ సెక్రటరీ పేడాడ సత్యనారాయణ, బత్తుల శ్రీనివాస చక్రవర్తి, కంచరాన సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.



జన్మభూమి-మాఊరు కార్యక్రమాల పోస్టర్ విడుదల చేస్తున్న సనపల

లక్ష్మిపురంలో ఉక్కు సిఎండి ప్రత్యేక పూజలు

గాజువాక, న్యూస్‌లీడర్ జీవిఎంసీ 53వ వార్డులోగల లక్ష్మీపురం కాలనీలో గల శ్రీశ్రీశ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం విశాఖ స్టీల్ ప్లాంట్ సిఎండి పి మధుసూధన్ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధుసూధన్‌కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ కమిటి సభ్యులతో సమావేశమైన సిఎండి ఆలయ విధి విధానాలు చేపడుతున్న పూజా కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. ఆలయ కమిటి సూచనలు తాము పాటించి ఆలయ అభివృద్ధికి సహకరిస్తామని ఆయన హామీ ఇద్చారు. ఈకార్య క్రమంలో మాజీ కార్పోరేటర్ గొర్లె వెంకినాయుడు,రాజు, శ్రీనివాసరాజు, కాశీరాజు, వరహాలబాబు, రమణ, పాల్గోన్నారు.



మౌజాన్ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాం

ఏపీ కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు ముస్తాక్ మహమ్మద్



శ్రీకాకుళం, న్యూస్‌లీడర్: రాజమహేంద్రవరంలో లాలాచెరువుకు చెందిన సూరాని మసీదు మౌజాన్‌ను గుర్తుతెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఛైర్మన్ ముస్తాక్ మహమ్మద్‌ప్రకటనలో పేర్కొన్నారు. దైవప్రార్థన చేసే మసీదు ప్రాంగణంలో ఈ హత్య జరగడం దారుణమన్నారు. అంతేగాక ముస్లిం పవిత్ర గ్రంథమైన ఖురాన్ దగ్ధం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇటువంటి సంఘటనలు ఖండించవల్సిన బాధ్యత ప్రజాస్వామ్యంలో వున్న అన్ని రాజకీయ పార్టీలపై, అన్ని వర్గాల వారిపై ఉందన్నారు. ఇటువంటి సంఘటన ద్వారా రాష్ట్రంలోని ముస్లిం సమాజంపై తీవ్ర ఆందోళన నెలకొంటుందని అన్నారు. భారతదేశం అన్ని కులాలు, అన్ని మతాలకు దేవాలయంల లాంటిదని, కాని ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు మతం యొక్క మనోభావాలు దెబ్బతింటాయన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ఈ సమస్యను పరిష్కరించి, ముస్లింల మనోభావా లను కాపాడాలని కోరారు. భవిష్యత్తు లో ఇటువంటి సంఘటనలు జరగ కుండా ప్రభుత్వం అన్ని విధాలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో వున్న వివిధ పార్టీలకు చెందిన మైనార్టీ నాయకులు స్పందించాలని, ఇటువంటి సంఘటలను జరిగినప్పుడు అందరూ ఐక్యంగా పోరాడాలని అన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
విశాఖపట్నం
సోమవారం 1-1-2018

పాక్‌కు షాక్



న్యూఢిల్లీ : భారత నేవీ మాజీ అధికారి కుల భూషణ్ జాదవ్‌ను చూడటానికి వెళ్లిన ఆయన తల్లి, భార్య లకు జరిగిన అవమానంపై మన దేశం సహా పలు ప్రపంచ దేశాలు ముక్తకం ఠంతో ఖండించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇకపై పాకిస్థాన్ విషయంలో భారత్ కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించుకున్నట్లుంది. అందుకే 192 మంది పాక్ యాత్రికులకు చివరి నిమిషంలో వీసా నిరాకరించి షాకిచ్చింది. వచ్చే నెల 1 నుంచి 8 వరకు ఢిల్లీలోని హజ్రత్ నిజాముద్దీన్ దర్గాలో ఉర్సు వేడుకలు జరుగనున్నాయి. నేపథ్యంలో ఇందులో పాల్గొనడానికి పాకిస్థాన్ నుంచి సుమారు 200 మంది యాత్రికులు వీసా కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే వాటన్నింటిని భారత్ తిరస్కరించింది. చివరి నిమిషంలో ఈ ప్రకటనతో యాత్రికులు సహా పాక్ అధికారులు ఖంగుతిన్నారు. భారత్ తీసుకున్న చర్య దురదృష్టకరమని పాకిస్థాన్ విదేశాంగ శాఖ విచారం వ్యక్తం చేసింది. ఈ చర్య సబబేనా అని భారత విదేశాంగ శాఖను ప్రశ్నిస్తూ ఓ ప్రకటనను విడుదల చేసింది. దౌత్య సంబంధాలను దెబ్బ తీసేలా భారత్ చర్యలు ఉన్నాయని.. ఇది ముమ్మాటికీ మానవ హక్కుల ఉల్లంఘన కిందకి వస్తుందని తెలిపింది.

అసలైన 'బాహుబలి'



హైదరాబాద్: పై ఫొటోలో కన్పిస్తున్న వ్యక్తిని చూశారా? ఓ ఏనుగు పిల్లను ఎంత జాగ్రత్తగా తీసుకెళుతున్నాడో. ఈ ఒక్క ఫొటోతో అతను హీరో అయిపోయాడు. ఇతని పేరు శరత్‌కుమార్. తమిళనాడులో ఫారెస్ట్ గార్డుగా పనిచేస్తున్నాడు.

ఇటీవల అతను గార్డుగా పనిచేస్తున్న అడవిలో ఓ ఏనుగు పిల్ల గుంతలో పడిపోయింది. దాంతో ఆ పిల్ల తల్లి అడవి సమీపంలో ఉన్న రహదారిపైకి వచ్చి వాహనాలను ఆపేసింది. కొందరు వ్యక్తులు దాన్ని అడవిలోకి తరిమేందుకు యత్నించగా గుంతలో పడి ఉన్న ఏనుగు పిల్ల కంటపడింది. వెంటనే వారు గార్డుకు సమాచారం అందించడంతో కుమార్ ఏనుగు పిల్లను కాపాడేందుకు వెళ్లాడు.

తిండి లేక నీరసించిపోయిన ఆ పిల్లను భుజాలపై



మోసుకుని దగ్గర్లోని ఆస్పత్రికి తరలించాడు. అతను పిల్లని ఎత్తుకుని తీసుకెళుతున్న ఫొటో సోషల్‌మీడియాలోకి రావడంతో వైరల్‌గా మారింది.

అందరూ తన కంటే బరువుగా ఉన్న ఏనుగు పిల్లను ఎలా మోసుకెళ్లావు అని ప్రశ్నిస్తున్నారని కుమార్ తెలిపాడు.

ప్రజలకు ఫేస్‌బుక్ క్షమాపణ

విద్వేష ప్రసంగాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలను తొలగించడంలో విఫలమైనట్లు ఓ విచారణలో తేలడంతో సోషల్ మీడియా దిగ్గజం ఫేస్‌బుక్ ప్రజలకు క్షమాపణలు చెప్పింది. తమ సేవల్ని మరింతగా మెరుగుపర్చుకుంటామని వెల్లడించింది. క్రౌడ్ సోర్సింగ్ సాయంతో ఈ విచారణను చేపట్టినట్లు అమెరికాకు చెందిన స్వచ్ఛంద దర్యాప్తు సంస్థ 'ప్రో పబ్లికా' తెలిపింది. ఇందులో భాగంగా ఫేస్‌బుక్‌లో విద్వేషపూరితమైన 900 పోస్టుల్ని పరిశీలించినట్లు వెల్లడించింది. ఈ పోస్టుల్లో విద్వేషపూరిత వ్యాఖ్యలు ఉన్నప్పటికీ ఫేస్‌బుక్‌లోని సెన్సర్లు, కంటెంట్ రివ్యూయర్లు అన్నింటినీ తొలగించలేదంది.

అభ్యంతరకర, రెచ్చగొట్టే వ్యాఖ్యలను గుర్తించడంలో సెన్సర్లు ఫేస్‌బుక్ మార్గదర్శకాలను ఉల్లంఘించాయని పేర్కొంది. ఇలా 49 పోస్టుల తొలగింపులో నిబంధనలు ఎందుకు పాటించలేదో తెలపాలని ప్రోపబ్లికా ఫేస్‌బుక్‌ను కోరింది. దీంతో



దాదాపు 22 ఘటనల్లో విద్వేష ప్రసంగాలు, వ్యాఖ్యలు తొలగించడంలో విఫలమయ్యామనీ.. ఇందుకు క్షమాపణలు కోరుతున్నట్లు ఫేస్‌బుక్ ఉపాధ్యక్షుడు జస్టిన్ ఒసాఫ్‌స్కై తెలిపారు. తమ సేవల్ని మరింత మెరుగుపర్చుకోవడంలో భాగంగా 2018లో ఈ విభాగంలో 20 వేల మంది కంటెంట్ రివ్యూయర్లు, ఇతర ఉద్యోగులను తీసుకుంటామన్నారు.

మాపై గెలవడం అంత ఈజీ కాదు: దక్షిణాఫ్రికా



ఈ నెల నెల 5 నుంచి భారత్, దక్షిణాఫ్రికా మధ్య టెస్టు సిరీస్ ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. ఆ తరువాత ఆరు వన్డేలు, మూడు టీ20లు కూడా జరగనున్నాయి. భారత్ ప్రస్తుతం వరుస విజయాలతో దూసుకు పోతున్నప్పటికీ దక్షిణాఫ్రికాలో ఇప్పటి వరకు మన జట్టు ఒక్క టెస్ట్ సిరీస్ కూడా గెలవలేదు. తాజాగా సఫారీ బౌలర్ మోర్నీ మోర్కెల్ మాట్లాడుతూ తామే గెలుస్తామని ధీమా వ్యక్తం చేశాడు. తమ దేశంలో టీమిండియా గెలవడం అంత ఈజీ కాదని వ్యాఖ్యానించాడు. టెస్టు సిరీస్ భారత్‌కు అగ్ని పరీక్ష వంటిదని చెప్పుకొచ్చాడు. కాగా, సుదీర్ఘ కాలం తరువాత తమ ఆటగాడు డేల్ స్టెయిన్‌పై మోర్కెల్ మళ్లీ ఆడుతున్నాడని, అతడు నెట్స్‌లో అద్భుతంగా బంతులు విసురుతున్నాడని చెప్పాడు.























Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832**

4న దివ్యాంగులకు సదరం క్యాంపు


ఎలమంచిలి, న్యూస్‌లీడర్: ఈ నెల 4వ తేదీన జన్మభూమి - మావూరు కార్యక్రమంలో భాగంగా ఎలమంచిలి శాసన సభ్యులు పంచకర్ల రమేష్‌బాబు అచ్యుతాపురం ప్రశాంతి పాలిటెక్నికల్ కళాశాల ఆవరణలో వికలాంగులకు సదరం క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఎలమంచిలి మున్సిపల్ కమిషనర్ వేగి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్యాంపు ఈ నెల 4వ తేదీన ఉదయం 9గంటల నుంచి నిర్వహించబడునని, ఎలమంచిలి పట్టణ, మండల వికలాంగులు తమ ధృవీకరణ పత్రాలతో హాజరుకావాలని ఆయన కోరారు.

ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

వాట్సాప్ మేసెజ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మహిళా పోలీసుస్టేషన్ సీఐ ప్రసాదరావు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మహిళా పోలీసుస్టేషన్ సీఐ ప్రసాదరావు అన్నారు. శనివారం సాయంత్రం పట్టణంలో నారాయణ జూనియర్ కళాశాలలో గల విద్యార్థినిలతో జరిగిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలలో గాని, రోడ్లమీద గాని ఈవ్‌టీజింగులకు పాల్పడితే తమకు ఫోన్ ద్వారా నేరుగా ఫిర్యాదు చేయవచ్చునన్నారు. పోలీసుస్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాల్సిన అవసరం లేదన్నారు. 1091 నంబరు గాని, 9440 904207 నంబర్లకు ఫోన్ చేసి తెలియజేయవచ్చునన్నారు. ఇలా ఫోన్ చేసిన వెంటనే ఈవ్‌టీజింగులకు పాల్పడేవారిపై వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. ఆడ పిల్లలు సత్ప్రవర్తనలతో మెలగాలని, వాట్సాప్‌లో మీ ఫొటోలు పెట్టరేదని, ఫేస్‌బుక్ మెసేజ్‌లకు దూరంగా ఉండాలని హితవు పలికారు. ఎవరైనా అబ్బాయిలు అమ్మాయిల పట్ల అసభ్యకరంగా చూడటం, మెసేజ్‌లు పంపడం కూడా నేరమేనని, వెంటనే తన దృష్టికి తేవాలని ఆయన తెలిపారు. పట్టణంలో బస్టాప్‌లు, కళాశాలల వద్ద సీటీమ్స్‌ను ఏర్పాటు చేశామని, మీ సమస్యలు ఏమైనా తక్షణమే పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. తెలియని వ్యక్తులతో స్నేహం చేయరాదని ఆయన తెలిపారు. సమాజంలో జరుగుతున్న చెడును కూడా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సీఐ ప్రసాదరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐలు కామేశ్వరరావు, దేవేంద్రుడు, ప్రిన్సిపల్ బాలరాజు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సీఐ ప్రసాదరావు

మహిళా పోలీసుస్టేషన్‌కు 443 కేసులు...

ఈ ఏడాది మహిళా పోలీసుస్టేషన్‌లో 443 కేసులు నమోదయ్యాయని సీఐ ప్రసాదరావు అన్నారు. స్టేషన్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వీటిలో 362కేసులు రాజీ కాగా 48 కేసులు నమోదు చేశామన్నారు. 33 కేసులు పెండింగులో ఉన్నాయన్నారు. మహిళా వేధింపుల కేసులను పరిష్కరించేలా భార్యా, భర్త కుటుంబ సభ్యులకు కౌన్సిలింగు ఇస్తున్నట్లు తెలిపారు. మహిళా చట్టాలకు ఈ ఏడాది 50 సదస్సులు నిర్వహించామని సీఐ ప్రసాదరావు తెలిపారు.


పాల్గొన్న విద్యార్థినులు

విద్యుత్ కార్మికులు చంద్రన్న బీమాలో చేరాలి

భవన నిర్మాణానికి స్థలం కేటాయిస్తాం

ఎమ్మెల్యే పీలా

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
ప్రైవేట్ ఎలక్ట్రికల్ కార్మికులంతా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన చంద్రన్న భీమాలో ప్రతీ ఒక్కరు చేరాలని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. ఆదివారం ఉదయం శ్రీసత్యనారాయణస్వామి కొండవద్ద గల మామిడితోటలో ఏర్పాటైన ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్ల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గత మూడేళ్ల క్రితం సంఘ భవనానికి స్థలం కేటాయిస్తామనే హామీలో భాగంగా శారదానది ఒడ్డున గల అన్నమయ్య పార్కు ప్రక్కన పదిసెంట్లు స్థలాన్ని కేటాయించడం జరుగుతుందన్నారు. సంక్రాంతి తరువాత అక్కడి పనులను ప్రారంభించుకోవాలని, తన గ్రాంట్ నుంచి ఐదు లక్షల రూపాయల నిధులను కూడా సమకూర్చడం జరుగుతుందన్నారు. కార్మికులంతా ఐక్యమత్యంతో మెలగి, కుటుంబ ఉన్నతికి పాటుపడాలన్నారు. పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని, ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకరాలను కూడా అందిపుచ్చుకోవాలని ఆయన కోరారు. ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్లకు ఇళ్లులేని వారందరికి ఇళ్లను కేటాయించడం జరుగుతుందన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారందరు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. జిల్లాలో అనకాపల్లి నియోజకవర్గానికి మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అత్యధిక ఇళ్లను కేటాయించారని ఆయన తెలిపారు. నియోజకవర్గ పరిధిలో విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు 18మందికి పది లక్షల రూపాయల చొప్పున ప్రభుత్వం తరపున సహాయం అందించడం జరిగిందని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. ముందుగా ఎమ్మెల్యే పీలాను అనకాపల్లి ఏరియా ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు కనికళ్ల కోటేశ్వరరావు, తుమ్మి సూరి అప్పారావు, సూరంపూడి రఘురామయ్యలు శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంకు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో పాల్గొన్న యువకులకు ఎమ్మెల్యే పీలా చేతులమీదుగా సర్టిఫికేట్లను అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీసత్యనారాయణమూర్తి దేవస్థానం ఛైర్మన్ ఆకాశి ఉమామహేశ్వరరావు (బాబు), మళ్ల సురేంద్ర, నీలేశ్ జైన్, పూసర్ల సుధీర్, బి.చౌదరి, ఎన్‌వీ కృష్ణ, ఎం.నాగేశ్వరరావు, బొండా శ్రీనివాసరావు, మార్టూరి అప్పారావు, అనపర్తి ఆదినారాయణ, కె.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే పీలాను సత్కరిస్తున్న యూనియన్ ప్రతినిధులు

నెహ్రూ నగర్‌లో డిగ్రీ కాలేజీ విద్యార్థిపై దాడి

మల్కాపురం,న్యూస్‌లీడర్ : జీవీఎంసీ 46 వార్డు నెహ్రూ నగర్‌లో పూరుకుటి సాయితేజ అని యువకుడు ప్రీజమ్ బిఎస్సీ రెండవ సంవత్సరం చదువుతున్న సాయితేజ పై దాడి జరిగిది మల్కాపురం పోలీసులు కేసు నమోద ప్రకారం సాయితేజ కాలేజీ ముగించుకుని తన మేనమామ మొల్లి పైడిరాజు ఇంటికి వెళ్లి దారిలో రాళ్ల గుట్టలు అడ్డంగా ఉన్నాయని పైడిరాజు చెబుతుండగా పొరుగున ఉన్న వంకల సన్యాసిరావుకు మధ్య వాగ్వదనాలు జరుగుతుండగా ఇంటిలో నుంచి వచ్చిన సన్యాసిరావు కుమారుడు కిశోర్ పాటు ప్రభాకర్‌రావు, అప్పారావు సాయితేజ ఎడమ చేతిపై గాయపరిచారు ఈ ఘటనపై సాయితేజ మల్కాపురం పోలీస్‌లో పిర్యాదు చేయడం జరిగింది ఈ కేసు సీఐ కేశవరావు పర్యవేక్షణలో దర్యాపు చేస్తున్నారు.

సమాజాభివృద్ధిలో భాగస్వాములవుదాం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : సమాజా భివృద్ధిలో అందరూ దోహదపడాలని స్వాతి కృష్ణారెడ్డి అన్నారు. ఈ పురోగతి లో రెడ్డి సమాజిక వర్గం కూడా భాగం కావాలని ఆయన సూచించారు. వేమన కల్చరల్ అసోసియేషన్ కార్యదర్శి బోరు కుమార్‌రెడ్డికి సంఘం నిర్వహించే కార్యకలాపాలకు లక్షరూపాయాల నిధిని ఆయన అందిచారు. అసోసియేషన్ వన భోజన సమారాధన తదితర కార్యక్రమాలకు ఈ నిధిని ఉపయోగపడాలని ఆయన ఆశించారు. ఇదేస్ఫూర్తితో సమాజంలో అన్నివర్గాలు, రంగాలలో వారికి అభివృద్ధి ఫలాలు అందేలా అందరూ బాధ్యత వహించాలని ఆయన పిలుపు నిచ్చారు.జిల్లాలో రెడ్డి సామాజిక వర్గంతో పాటు ప్రతి ఒక్కరికీ అసోసియేషన్ ఆదర్శంగా వుండాలని ఆయన కోరారు.



జన్మభూమి కార్యక్రమంపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

అనకాపల్లి, న్యూస్‌లీడర్:
పట్టణంలోని ఎంపీడీవో కార్యాల యంలో స్థానిక శాసన సభ్యులు పీలా గోవింద సత్యనారాయణ ఆదివారం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనవరి రెండు నుంచి జరగబోయే జన్మభూమి - మావూరు కార్యక్రమంలో చేయవలసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. అధికారులు మూడు టీమ్‌లుగా ఏర్పటు చేసి, అందులో ఈవోఆర్డీ హెడ్‌గా ఒక టీమ్, ఎంపీడీవో హెడ్‌గా ఒక టీమ్, తహశీల్దార్ హెడ్‌గా ఒక టీమ్ ఏర్పాటుచేసి వారి ఆధ్వర్యంలో మండలంలోని గ్రామాలలో జన్మభూమి - మావూరి కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రోజుకో సాంస్కృతిక కార్యక్రమం ఏర్పాటు చేయాలన్నారు. అంతేకాకుండా చంద్రబాబునాయుడు ప్రసంగాలను లైవ్‌లో ప్రతీ గ్రామంలో టెలీకాస్ట్ చేయడం జరుగుతుందన్నారు. ప్రతీ గ్రామంలో జనవరి 7వ తేదీన 5కే రన్ నిర్వహిస్తామన్నారు. 11వ తేదీన బహుమతుల ప్రధానోత్సవం ఉంటుందన్నారు. గ్రామాలలో పంపిణీ చేయడాని 14వందల గునపాలు పంపిణీ చేస్తామన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే పీలా

టీడీపీ ప్రచారాలుగా జన్మభూమి సభలు

అనకాపల్లి, న్యూస్‌లీడర్:
జనవరి రెండవ తేదీ నుంచి జరగవలసిన గ్రామ సభలను జన్మభూమి - మావూరి అని పేరుగా మార్చి అధికారపార్టీ ప్రచార సభలుగా మార్చేసి ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని అఖిలపక్షం సమావేశం పేర్కొంది. ఆదివారం కోడుగంటి గోవిందరావు భవనంలో సమావేశమైన అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో 73, 74 సవరణల ద్వారా ప్రజలకు జవాబుదారీగా జరగవలసిన గ్రామ సభలను నిర్వీర్యం చేసి ప్రజలకు సంక్షేమ పథకాలు ఇస్తామని ప్రలోభపెట్టి అధికారపార్టీ 2018లో జరిగే ఎన్నికలకు సన్నద్ధం కావడానికి ప్రచార సభలుగా మార్చేస్తున్నారన్నారు. గతంలో జరిగిన జన్మభూమి సభలలో పేదలు పెట్టుకున్న దరఖాస్తులకు ఇప్పటి వరకు ఎటువంటి స్పందన లేదన్నారు. పెండింగులోనే నియోజకవర్గంలో వేలలో దరఖాస్తులు ఉన్నాయని, ఈ సభలలోనైనా పరిష్కారం చూపించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాల అమలులో వివక్షత లేకుండా అందరికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశారు. సమావేశంలో అఖిలపక్ష నాయకులు మళ్ల మాధవరావు, ఎ.బాలకృష్ణ, వైఎస్ భద్రం, కోరిబిల్లి శంకర్రావు, కనిశెట్టి సురేష్‌బాబు, బొట్టా చిన్నిలు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న అఖిలపక్ష నాయకులు

జ్వలితాస్త్రాలు కవితా సంపుటి ఆవిష్కరణ

కథా రచయితలకు సత్కారం

అనకాపల్లి, న్యూస్‌లీడర్:
పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో జరిగిన అనకాపల్లి సాహితీ మిత్రుల సమావేశంలో గాజువాకకు చెందిన లక్కోజు రాజా గణేష్ కవితా సంపుటిని కోరుకొండ బుచ్చిరాజు ఆవిష్కరించారు. మాధవీ సనారా పుస్తక పరిచయం చేయగా సభకు సంస్థ కన్వీనర్ డాక్టర్ యిమ్మిడిశెట్టి చక్రపాణి అధ్యక్షత వహించారు. తదనంతరం స్వాతి అనిల్ కథల పోటీలలో 25వేల రూపాయలు బహుమతిగా పొందిన సముద్రం కథా రచయిత బొడ్డేడ బలరామస్వామిని, రమ్య భారతి జాతీయ కథల పోటీల్లో 15వందలు బహుమతి పొందిన జీఎస్‌కే సాయిబాబాను, సాహితీ కిరణంవారి కథల పోటీల్లో వెయ్యి రూపాయలు బహుమతి పొందిన రచయిత్రి రాయవరపు సరస్వతి (చోడవరం)లను సాహితీ మిత్రులు సత్కరించారు. ఈ సమావేశంలో జి.రంగబాబు, డాక్టర్ భువన్, అమర జ్యోతి, ఎంవీ చలం, వజ్రపు త్రినాధరావు, సన్నికంటి ఆదినారాయణ, అడ్వకేట్ శివయ్య, గ్రంథాలయ అధికారిణి సాయిదేవి, బల్లా నాగభూషణం, గట్టి బ్రహ్మాజీ పాల్గొన్నారు.


రచయితలను సత్కరిస్తున్న దృశ్యం

రైతుల మోసం చేస్తున్న టీడీపీ ప్రభుత్వం: బొడ్డేడ

మునగపాక, న్యూస్‌లీడర్: రైతుల పక్షపాతి అని చెప్పుకుంటున్న టీడీపీ ప్రభుత్వం అన్ని విధాల మోసం చేస్తుందని వైఎస్సార్ సీపీ ఎలమంచిలి నియోజకవర్గం సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ అన్నారు. ఆదివారం మునగపాక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చంద్రన్న కానుకలలో భాగంగా బెల్లంను గుజరాత్ రాష్ట్రం నుంచి కొనుగోలు చేయడం అన్యాయమన్నారు. స్థానికంగా ఉన్న బెల్లం మార్కెట్‌లో ఒకటవ రకం బెల్లం కేజీ 32రూపాయలకు దొరుకుతుంటే గుజరాత్ రాష్ట్రం నుంచి 48రూపాయలకు కొనుగోలు చేసి రైతులను మోసం చేయడం అన్యాయం కాదా అని ప్రశ్నించారు. ఇక్కడి రైతులను ఆదుకోలేని రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఏం మేలు చేస్తుందన్నారు. ఇప్పటికైనా రైతులకు మేలు జరిగే విధంగా చూడాలన్నారు. ప్రజాప్రతినిధులు కూడా దీనిపై స్పందించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు మళ్ల సంజీవరావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బొడ్డేడ ప్రసాద్

ఘనంగా న్యూఇయర్ సంబరాలు

అనకాపల్లి, న్యూస్‌లీడర్:
నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ దాడి వీరునాయుడు కళాశాలలో యంగ్‌బీట్స్ -2018 న్యూఇయర్ వేడుకలు ఘనంగా జరిగాయి. జార్జిక్లబ్ ఆవరణలో ఉదయం పది గంటల నుంచి విద్యార్థుల కోలాహలం మధ్య నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ విద్యార్థులచే ప్రదర్శించిన పలు దేశభక్తి గీతాలు, జానపద నృత్యాలు, హాస్యవల్లరి అందరిని అబ్బురపరిచే విధంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కోరిబిల్లి రమేష్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో నేటి విద్యార్థులు సమైక్యత స్ఫూర్తితో దేశాభివృద్ధితో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఒకరినొకరు అభినందించుకుంటూ భారీ కేక్ కట్ చేసి ఆనందోత్సవాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.దయామధురి, డి.శ్రీధర్‌రావు, ఇతర అధ్యాపకులు, వెయ్యి మంది విద్యార్థులు పాల్గొన్నారు.


వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

4 నుంచి స్వచ్ఛ సర్వేక్షణ్ - 2018

ఎలమంచిలి, న్యూస్‌లీడర్:
జనవరి 4వ తేదీ నుంచి దేశంలోనే 4041 పురపాలక సంఘాల మధ్య స్వచ్ఛ సర్వేక్షన్ - 2018 కార్యక్రమం కింద ఆరోగ్యకరమైన పోటీని నిర్వహించి దేశ, రాష్ట్ర వ్యాప్తంగా ర్యాంకులు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఛైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి అన్నారు. ఇందులో భాగంగా ఈ పోటీలు ఏఏ విభాగాలలో ఉంటే బాగుంటుంది, మంచి ర్యాంకు పొందాలంటే పురపాలక సంఘం ఏం చేయాలి, ప్రజలు ఏం చేయాలి, వ్యాపారస్తులు ఏంచేయాలి, అనే విషయాలపై ప్రజలందరికి అవగాహన కల్పించడానికి ఆదివారం ఛైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి, మున్సిపల్ కమిషనర్ వేగి సత్యనారాయణలు కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కరపత్రాన్ని ఇంటింటికి ఇచ్చి ప్రజలకు అవగాహన కల్పించి సర్వేక్షణలో పాల్గొని మంచి ఫలితాలు సాధించి మున్సిపాలిటీని ప్రథమంలో ఉంచేందుకు కృషి చేయాలని కోరారు.


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఛైర్‌పర్సన్ రమాకుమారి, అధికారులు

సంతోషంగా కొత్త ఏడాది ఉత్సవాలు

ప్రత్యేక పోలీసు బృందాలతో నిఘా

ఎస్‌పేడీ, న్యూస్‌లీడర్:



జిల్లాలోని ప్రజలందరు సంతోషంగా కొత్త ఏడాది ఉత్సవాలను నిర్వహించుకోవాలని ఎయిర్‌పోర్టు జోన్ పోలీస్ స్టేషన్ సీఐ ఎస్.పీ ప్రభాకర్ అన్నారు. 31వ తేది రాత్రి జిల్లా వ్యాప్తంగా పోలీసు నిఘా ఉంటుందన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావివ్వకుండా సంతోషం గా ఉత్సవాలు జరుపుకోవలని శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. రోడ్డు ప్రమాదాలకు గురై అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని కోరారు. ఎట్టి పరిస్థితుల్లో మద్యం తాగి వాహనం నడపరాదని సూచించారు. జిల్లా వ్యాప్తంగా పటిష్టమైన బందోబస్తును కమిషనర్ ఏర్పాటు చేశారన్నారు. ముఖ్యమైన కూడళ్లలో పికెట్లు, స్పెషల్ పార్టీ పోలీసుల బందోబస్తు ఉంటుందని చెప్పారు. సీసీ.కెమెరాలు, బాడీవోర్న్ కెమెరాల ద్వారా నిఘా ఏర్పాటు చేశామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం చట్టరీత్యా నేరమన్నారు. బైక్ రేసింగ్, వాహనాలకు సైలెన్సర్లు తీసేసి విపరీతమైన శబ్దాలతో వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామని చెప్పారు. డిసెంబరు 31వ తేది రాత్రి 10 గంటల నుంచి ప్రతి ఠాణా పరిధిలో శ్వాస విశ్లేషణ పరికరం, స్పీడ్‌గన్‌లతో వాహనాలను తనిఖీ చేస్తామన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత

ఎస్‌పేడీ, న్యూస్‌లీడర్:
స్థానిక జీవీఎంసీ 42 వార్డులో నివాసం ఉంటున్న కె .అమరావతికి రూ. 80,000, రెడ్డి పార్వతికి రూ.80,000, వ్యక్తి ఇటీవల అనారోగ్యం పాలవడంతో పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పి గణబాబు చేతుల మీదుగా చెక్కు, ఉత్తర్వులను బాధితులకు ఆదివారం వాళ్ళ ఇళ్లకు నేరుగా వెళ్లి అందజేశారు. కుటుంబంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్న ధృడ సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఈ సహాయాన్ని అందచేశామని ఎమ్మెల్యే తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యమని ఆరోగ్యవంతమైన సమాజమును, అభివృద్ధి సాధ్యం సాధ్యమని శారీరకంగా మానసికంగా ఆరోగ్యం ఉంటేనే ఉల్లాసంగా ఉత్సాహంగా జీవించగలమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు టిడిపి అధ్యక్షుడు కామాకుల నాగేశ్వరావు, అంగటి మూర్తి, కామాకుల చంద్రరావు, జన్మభూమి కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



చూచుకొండలో పోలం పిలుస్తుంది


మట్టి నమూనా పరీక్షలు చేయిస్తున్న శాస్త్రవేత్తలు

మునగపాక, న్యూస్‌లీడర్:
ఆత్మా సౌజన్యంతో మండలంలోని చూచుకొండ గ్రామంలో పోలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా అభ్యుదయ రైతులతో చర్చాగోష్టి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరువాక శాస్త్రవేత్తలు కె.మోష, పీటీ ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ రైతులందరూ తప్పనిసరిగా మట్టి నమునా పరీక్షలు చేయించి భూసార పరీక్షల ఆధారంగానే ఎరువులు వాడాలని, తద్వారా భూసార పరిరక్షణతో పాటు చీడపీడల ఉధృతి తగ్గించవచ్చని తెలిపారు. మట్టి నమూనాలను సేకరించే విధానం రైతులకు ప్రత్యేక్షంగా వివరించారు. అంతర పంటలు, చిరు ధాన్యాలు, ఆరుతడి పంటల ఉపయోగాలు, సాగు వివరాలు వివరించారు. అనకాపల్లి వ్యవసాయ సహాయ సంచాలకురాలు టి.శ్రీదేవి, మండల వ్యవసాయ అధికారి సీహెచ్ నాగసాయి పావని రైతులకు మినుములు, చిరు సంచుల ప్రదర్శన క్షేత్రంకు ఎల్‌బీజీ - 752, ఎల్‌బీజీ - 12 రకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో లక్ష్మీ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

జన్మభూమి - మాఊరిని విజయవంతం చేయాలి

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
జనవరి 2 నుంచి 12వ తేదీ వరకు జరగనున్న జన్మభూమి - మావూరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుగుదేశంపార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రనాయుడు పార్టీనేతలకు సూచించారు. శనివారం అమరావతి నుంచి పార్టీ నేతలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయం నుంచి రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు, ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్యే గణబాబు, బండారు సత్యనారాయణమూర్తి, పల్లా శ్రీనివాసరావు, జిల్లా తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావు, పీలా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. జన్మభూమి కార్యక్రమంలో ప్రజలను పెద్దఎత్తున భాగస్వాములను చేయాలని పార్టీ శ్రేణులు, మహిళలు, యువత తదితర అనుబంధ విభాగాలకు చెందిన నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చేయాలని పార్టీ శ్రేణులను కోరారు.


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీష్

ఘనంగా పలకా రవి జన్మదిన వేడుకలు


కేక్ కట్ చేస్తున్న రవి

తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్:
పలకా ఎడ్యుకేషనల్ ట్రస్టు ఛైర్మన్, యువ నాయకుడు పలకా రవి జన్మదిన వేడుకలు ఆదివారం పట్టణంలోని విజయరామరాజుపేటలోని ఆయన స్వగృహంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ సీఐ సంపతిరావు విద్యాసాగర్, రూరల్ ఎస్ఐ ఆదినారాయణరెడ్డి పాల్గొని రవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రవి కేక్ కట్ చేసి అభిమానులకు పంచారు. సుమారు 200 మంది పేదలకు బియ్యం, చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఐ విద్యాసాగర్ మాట్లాడుతూ జన్మదినం సందర్భంగా ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ప్రతీ ఒక్కరూ జన్మదినోత్సవానికి ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షులు మందపాటి జానకీరామరాజు, సకలా గోవింద్, ఆకాశి ఉమామహేశ్వరరావు, డాక్టర్ జి.రామ్మూర్తి, అళ్ల రామకృష్ణ, పలకా రాము, పలకా సత్యనారాయణ, పూడి త్రినాధరావు, పోలవరపు మహలక్ష్మి, ఆడారి కుమారస్వామి, బొబ్బిలి అప్పారావు, బొట్టా చిన్ని యాదవ్, భర్నికాన రాము, పలకా రవి మిత్రమండలి సభ్యులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


చీరలు పంపిణీ చేస్తున్న పలకా రవి